

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టుకు భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



నందన్ ఎలక్ట్రానిక్స్
సెల్ నెం. 9949010118
డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కామెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ


Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05



విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 200 | ది. 15-10-2025 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 200 | Date : 15-10-2025 | Wednesday | Pages : 8 | Rs.1/-


# విశాఖకు 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి

- దేశంలో తొలి ఏఐ డేటా హబ్ ప్రకటించిన గూగుల్
- అమెరికా వెలుపల అతిపెద్ద డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటుకు నిర్ణయం
- సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రుల సమక్షంలో ప్రకటించిన గూగుల్
- దేశంలో మొదటి గిగావాట్ స్కేల్ డేటా సెంటర్ విశాఖకు రావటం గర్వకారణమన్న సీఎం చంద్రబాబు
- భారత డిజిటల్ ట్రాన్సఫర్మేషన్ కు ఇది సరికొత్త అధ్యాయమన్న ముఖ్యమంత్రి
- డేటా సెంటర్ ఏర్పాటు పై ఎక్స్ వేదికగా ప్రకటించిన గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్.
- విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేసిన ప్రధాని మోదీ







**ఢిల్లీ,అక్టోబరు 14 (వార్తాప్రభ) :** విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించే విషయంలో ఆంధ్రప్రదేశ్ సువర్ణ అధ్యాయం లిఖించింది. ప్రపంచాన్ని శాసిస్తున్న డేటా, ఏఐ లాంటి రంగాల్లో విశాఖ నగరం కేంద్ర బిందువు కానుంది. ప్రపంచ ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ విశాఖ వేదికగా భారీగా పెట్టుబడులు పెట్టనున్నట్టు ప్రకటించింది. అమెరికా వెలుపల అతిపెద్ద ఏఐ డేటా హబ్ ను విశాలో ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించింది. ఈమేరకు ఢిల్లీలో జరిగిన భారత్ ఏఐ శక్తి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఏఐ డేటా హబ్ ఏర్పాటు కోసం రానున్న ఐదేళ్ల కాలంలో 15 బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెట్టనున్నట్టు గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ ప్రకటించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ" వచ్చే ఐదేళ్లలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాలని గూగుల్ నిర్ణయించడం సంతోషం కలిగిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఈ భారీ పెట్టుబడి భారత డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ లో ఒక కొత్త అధ్యాయం. దేశంలో మొదటి గిగావాట్-స్కేల్ డేటా సెంటర్ విశాఖకు రావటం ఏపీకి గర్వకారణం. రియల్ టైమ్ డేటా, హిస్టారికల్ డేటాల సాయంతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే టెక్నాలజీని భారత్ వేగంగా అందిపుచ్చుకుంటుంది. ఏపీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను ప్రతీ కుటుంబానికీ దగ్గర చేసేలా ప్రయత్నిస్తాం. హైటెక్ సిటీ నిర్మాణంతో హైదరాబాద్ దశ మారింది. ఇప్పుడు విశాఖలో ఏఐ డేటా హబ్ రాకతో ఏపీ దశ మారుతుంది. ప్రధాని మోదీ టెక్నాలజీని వేగంగా అందిపుచ్చుకుంటారు. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు గురించి చెప్పగానే ఆయన వచ్చే ఏడాది ఫిబ్రవరిలో గ్లోబల్ ఏఐ కాన్ఫరెన్సు నిర్వహించే విషయమై ఆలోచన చేశారు. ఈ డేటా సెంటర్ ఏర్పాటుకు సహకరించిన ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్ లకు ధన్యవాదాలు. ఇంతటి భారీ పెట్టుబడిని ఏపీకి తీసుకురావటంలో ప్రధాన పాత్ర పోషించిన ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు అభినందనలు" అని ముఖ్యమంత్రి అన్నారు.

**డేటా సెంటర్ పాలసీతో ఏపీకి అతిపెద్ద గూగుల్ ఏఐ డేటా హబ్ ..** విశాఖలో ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేయబోతున్నట్టు గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. గిగావాట్ స్కేల్ కంప్యూటింగ్ కెపాసిటీ, సబ్ సీ గేట్ వే సహా భారీ స్థాయి ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు కోసం 15 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనున్నట్టు తెలిపారు. దేశ ప్రగతిలో ఈ పెట్టుబడి, ఏఐ డేటా సెంటర్ కీలకంగా మారబోతున్నట్టు సుందర్ పిచాయ్ స్పష్టం చేశారు. ఈ విషయంపై ప్రధాని మోదీతో మాట్లాడినట్టు సుందర్ పిచాయ్ పేర్కొన్నారు. ఈ ట్వీట్ పై స్పందించిన ప్రధాని మోదీ విశాఖ నగరంలో గూగుల్ ఏఐ డేటా హబ్ ద్వారా టెక్నాలజీ అందరికీ చేరువ అవుతుందని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా భారత నిర్మాణంలో ఈ ఐటీ మౌలిక సదుపాయం కీలకంగా మారుతుందని స్పష్టం చేశారు. ఇక భారత్ ఏఐ శక్తి పేరిట నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రులు ఈ ప్రాజెక్టుతో వివిధ రంగాలకు అవసరమైన సేవలు అందుతాయన్నారు. ఈ ప్రాజెక్టు అత్యంత వేగంగా అమల్లోకి రావటం దేశ ప్రగతిలో అత్యంత కీలకమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారు. విజనరీ నేతలు ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంటి వారి ఆలోచనలు తీసుకువచ్చిన విధానాల వల్ల ఈ ప్రాజెక్టు సాకారం అయ్యిందన్నారు. ప్రోగ్రెసివ్ పాలసీలు, నిర్ణయాల్లో డైనమిజం వల్లే ఇది సాధ్యం కేంద్రంలోనూ, ఆంధ్రప్రదేశ్ లోనూ ఈ తరహా సుపరిపాలన ఉందిని తెలిపారు. టెక్నాలజీకి ఎక్కువగా ప్రాధాన్యమిచ్చే ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలు దేశప్రగతిలో కీలక భూమిక పోషిస్తున్నాయని కేంద్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. దేశంలో డేటా సెంటర్ పాలసీ ద్వారా ఈ తరహా డేటా సెంటర్లు ఏర్పాటు అవుతున్నాయని అన్నారు. ఏఐ డేటా హబ్ ఏర్పాటుతో గ్లోబల్ కనెక్టివిటీ హబ్ గా విశాఖ మారుతుందని గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ వ్యాఖ్యానించారు. ఈ డేటా సెంటర్ ద్వారా వివిధ సంస్థలకు సరైన అవకాశాలు లభిస్తాయని అన్నారు. భారత్ తో పాటు వివిధ దేశాలను అనుసంధానించేందుకు విశాఖలోని డేటా హబ్ వేదిక అవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు , గూగుల్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

**విశాఖ నుంచే ప్రపంచ దేశాలకు అనుసంధానం..** ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ద్వారా 2030 నాటికి గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడిని భారత కరెన్సీలో (రూ.1.33 లక్షల కోట్లు) విశాఖలో పెట్టనుంది. అమెరికా వెలుపల ప్రపంచంలోనే భారీ పెట్టుబడిగా గూగుల్ సంస్థ స్పష్టం చేసింది. గిగావాట్ స్కేల్ కంప్యూటింగ్ సామర్థ్యంతో ఏఐ డేటా హబ్ ను గూగుల్ విశాఖలో ఏర్పాటు చేయనుంది. గూగుల్ జెమిని ఏఐ, గూగుల్ సెర్చ్, గూగుల్ వర్క్ స్పేస్ , యూట్యూబ్, క్లౌడ్, జీమెయిల్ లాంటి సేవలను ఈ హబ్ ద్వారా అందించనుంది. భారత్ దేశంతో పాటు దక్షిణాసియా దేశాలైన సింగపూర్, మలేసియా సహా ఆస్ట్రేలియా లాంటి దేశాలకు విశాఖ ఏఐ డేటా హబ్ నుంచే గూగుల్ సేవలు అందనున్నాయి.

## రాష్ట్ర గ్రామీణ ముఖచిత్రం మారేలా పల్లె పండగ 2.0

- పల్లెల్లో పట్టణ స్థాయి అభివృద్ధికి బాటలు వేసేలా ప్రణాళికలు
- పల్లె పండగ 2.0 సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు దిశానిర్దేశం



**విజయవాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) :** పల్లె పండగ విజయం ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగించేలా పల్లె పండగ 2.0 ప్రణాళికలు ఉండాలని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ముఖచిత్రం సంపూర్ణంగా మారేలా ఈ ప్రణాళికలు ఉండాలని తెలిపారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో త్వరలో ప్రారంభం కానున్న పల్లె పండుగ 2.0 పై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రహదారుల అభివృద్ధి, నూతన రహదారుల నిర్మాణం, మరమ్మతులు, గోశాలలు, మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ, ఒ.ఎస్.డి. వెంకటకృష్ణ, ఇంజనీరింగ్ చీఫ్ పంచాయతీరాజ్ బాలు నాయక్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నకిలీ మద్యం నివారణపై కఠిన చర్యలు

### -ఆన్‌లైన్ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశాలు



**విజయవాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) :** ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర నేతృత్వంలో ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా, డైరెక్టర్ చామకూరి శ్రీధర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ తదితర అధికారులు వర్చువల్ గా సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డెప్యూటీ కమిషనర్లు నుంచి స్టేషన్ హౌస్ ఆఫీసర్ల వరకు అందరూ ఫీల్డ్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటీవల వచ్చిన నకిలీ మద్యం ఆరోపణలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్సైజ్ చట్టాల అమలులో నిర్లక్ష్యం వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో బెల్ట్ షాపులు లేదా అనధికారికంగా మద్యం విక్రయించే కేంద్రాలు ఎక్కడా ఉండకూడదని, వాటిపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని మంత్రి సూచించారు. ఎక్సైజ్ డైరెక్టర్ చమకూరి శ్రీధర్ ఈ సందర్భంగా "ఏపీ ఎక్సైజ్ సురక్ష" మొబైల్ యాప్ పనితీరును ప్రత్యక్షంగా ప్రదర్శించారు. లైసెన్సుదారులు ఈ యాప్‌ను వెంటనే ఇన్‌స్టాల్ చేసి యాక్టివేట్ చేయాలని ఆయన సూచించారు. అక్టోబర్ 16 నుండి రాష్ట్రంలోని అన్ని రిటైల్ లిక్కర్ విక్రయాలు తప్పనిసరిగా "ఏపీ ఎక్సైజ్ సురక్ష (రిటైలర్)" యాప్ ద్వారా మాత్రమే జరగాలి, ప్రతి మద్యం సీసాపై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి దాని నిజమైనదా కాదా అనేది నిర్ధారించాలి అని కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రభుత్వం పారదర్శకత, వినియోగదారుల భద్రత, నకిలీ మద్యం నిర్మూలన కు కట్టుబడి ఉందని, సాంకేతిక ఆధారిత చర్యలతో ఎక్సైజ్ శాఖ పనితీరును బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఈ వారం రూ.252.87 కోట్ల విడుదల

- తొలి ఆరు నెలల్లో మొత్తం రూ. 2233.21 కోట్లకు చేరిన చెల్లింపులు
- జోరుగా సాగుతున్న ఇండ్ల నిర్మాణాలు

**హైదరాబాద్,అక్టోబరు 14 (వార్తాప్రభ) :**ఇందిరమ్మ ఇండ్ల పథకం లో లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేస్తున్నది. ఈ పథకంలో భాగంగా ప్రస్తుత సంవత్సరంలో ఇంతవరకు రూ.2233.21 కోట్లను విడుదల చేసి లబ్దిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి.గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో ఆయా ఇంటి నిర్మాణపు పనులను బట్టి ప్రతి సోమవవారం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులను విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ వారం రికార్డు స్థాయిలో రూ. 252.87 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు, పథకం ప్రారంభం నాటి నుంచి ఒక వారంలో ఇంత పెద్ద మొత్తాన్ని లబ్దిదారులకు విడుదల చేయడం ఇదే మొదటిసారి. ఈ నిధులను 22,305 మంది లబ్దిదారులకు వారి ఖాతాల్లో ఈ వారం జమచేసినట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ వి.పి.గౌతం తెలిపారు. ఈ మొత్తంతో కలుపుకుని ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇంతవరకు లబ్దిదారులకు చెల్లించిన మొత్తం రూ.2233.21 కోట్లకు చేరిందని ఆయన వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని, ప్రస్తుతం సుమారు 2.18 లక్షల ఇండ్ల పనులు వివిధ దశల్లో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇంతవరకు చేసిన చెల్లింపుల వివరాలు ఇలా ఉన్నాయి. బేస్ మెంట్ స్థాయి నిర్మాణాలకు చెల్లింపులు: 1,43,963 (రూ.1439.63 కోట్లు), రూఫ్ లెవల్ నిర్మాణాలకు:46,206 (రూ.462.06 కోట్లు), శ్లాబ్ పూర్తి అయినవి :16,576 (331.52 కోట్లు).

## గూగుల్ ఇన్వెస్టిమెంట్‌పై శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు, ఎంపీలతో సీఎం చంద్రబాబు



**అమరావతి,అక్టోబరు 14 (వార్తాప్రభ) :** ఏపీ బ్రాండ్ పునరుద్ధరణతోనే 16 నెలల్లో భారీ పెట్టుబడులు సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గూగుల్ డాటా సెంటర్ ఏర్పాటు ఏపీ చరిత్రలోనే కాకుండా...దేశ ఐటీ చరిత్రలోనే ఇదొక పెద్ద మలుపు కానుందని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ దశ దిశ నాడు మైక్రోసాఫ్ట్‌తో మారిందని....నేడు ఏపీలో గూగుల్ డాటా సెంటర్ ఆ పాత్ర పోషిస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీకి గూగుల్ డాటా సెంటర్ రావడంలో ఐటీ మంత్రి లోకేష్ కీలక పాత్ర పోషించారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ సంస్థను సంప్రదించి...నిరంతరం ఫాలో అప్ చేయడం వల్లే లక్ష్యాన్ని చేరుకున్నామని సీఎం అన్నారు. ఢిల్లీలో గూగుల్ సంస్థ నిర్వహించిన భారత్ ఏఐ శక్తి సదస్సులో పాల్గొన్న అనంతరం అమరావతికి చేరుకున్న సీఎం చంద్రబాబుకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు శుభాకాంక్షలతో స్వాగతం పలికారు. థాంక్యూ సీఎం సార్, గూగుల్ కమ్స్ టు ఏపీ అంటూ సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలతో సీఎం చంద్రబాబు కొద్దిసేపు ముచ్చటించారు.


మహారాజశ్రీ విజయవాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 134 of 2020

I.A. No. 536 of 2025

వెలగపూడి విజయేశ్వరరావు ... పిటిషనరు

Vs

వల్లూరు అన్నపూర్ణ వగైరాలు ... రెస్పాండెంట్లు

R-2 : చీమకుర్తి జానకిదేవి, భర్త : శేషుబాబు, D.No. 14/124, రైస్‌పేట్, చర్ల, ఖమ్మం జిల్లా, తెలంగాణ స్టేటు.

R-4 : కొరారి వెంకట శాయి రమేష్, తండ్రి : వెంకట రామ మోహనరావు, D.No. 9-235, తాడేపల్లి పోలీస్ స్టేషన్ వెనుక, తాడేపల్లి, గుంటూరు జిల్లా.

R-5 : కోరాడ వెంకటేష్, తండ్రి : వెంకట రమణ, శాయి బాబా గుడి దగ్గర, 3rd లైను, న్యూ రాజ రాజేశ్వరిపేట, విజయవాడ.

రెస్పాండెంట్లు 2, 4 మరియు 5 వారలను పై దావాలో ప్రతివాద్లుగా చేర్చమని I.A. No. 536 of 2025 పిటిషను దాఖలు చేయగా పై వారలకు నోటీసు నిమిత్తం ది. 24-10-2025వ తేదీకి వాయిదా వేసినారు. సదరు రెస్పాండెంట్లు 2, 4 & 5 లకు ఏమయినా ఆక్షేపణలు ఉన్నచో పై వాయిదా రోజు పై కోర్టులో ఉదయం గం. 10-30 లకు హాజరయి తెలుపుకోవలెను. లేనిచో పరోక్షమందు తీర్మానించ బడును.

ఇట్లు
వి. శేషు మోహాన్
అడ్వకేటు, విజయవాడ.
13-10-2025



In the Court of the Hon'ble 4th Additional District Judge Cum Principal Family Court At Vijayawada

F.C.O.P. No. 1554/2024

Between :-
Veeranki Kalyani ... Petitioner
And
Veeranki Srinivasa Rao ... Respondent

Address :-
Veeranki Srinivasa Rao, S/o. Satyanarayana, Hindu, Aged about 46 Years, Occ : Daily Wage Worker, R/o. Near Electricity Transformer, Venkatapuram Post, Kalidindi (M), Eluru District - 521344, Cell No. 9640370961

పై దావాలో Respondent Court నకు హాజరు అగుటకు గాను ది. 18-11-2025 తేదిన వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలను మీరు గాని, మీ లాయరు ద్వారా గాని హాజరై తెలుపుకొనవలయును. లేని యెడల తమ పరోక్షమందు విచారించి తీర్మానించెదరు.

ఇట్లు
N. Srinivas
Advocate for Plaintiff
No. 33-18-16, C.V.K. Street, Suryaraopet, Vijayawada - 520 002
Phone : 9849253811
14-10-2025


## బీ-ఫామ్‌తో పాటు రూ.40 లక్షల చెక్కు ఇచ్చిన కేసీఆర్





**హైదరాబాద్,అక్టోబరు 14 (వార్తాప్రభ) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగంటి సునీత గోపీనాథ్‌కు పార్టీ అధినేత కేసీఆర్ బీ-ఫామ్ అందజేశారు. ఎన్నికల ఖర్చు నిమిత్తం పార్టీ తరపున 40 లక్షల రూపాయలు చెక్కును అందించారు. ఈ సందర్భంగా దివంగత మాగంటి గోపీనాథ్ కూతుళ్లు కుమారుడు, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు. కాగా, ఈ ఉపఎన్నికను బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. సిట్టింగ్ స్థానాన్ని దక్కించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగానే మాగంటి గోపినాథ్ భార్య సునీతకు టికెట్ కేటాయించింది. గోపినాథ్ మృతి సానుభూతితో విజయం సాధిస్తామని గులాబీ పార్టీ అంచానా వేస్తున్నది. మాగంటి గోపీనాథ్ మృతితో ఉప ఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే.

## నాగబాబు మౌనం వెనుక అసలు సీక్రెట్ ఇదేనా?



**విజయవాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో జనసేన ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే నేతల్లో ఒకరు. ఎప్పుడూ ఎక్కడో ఒక చోట బహిరంగంగా స్పందిస్తూ, ఎక్స్ లో కౌంటర్ పోస్టులతో హాట్ టాపిక్ అవుతుంటారు. కానీ గత కొన్ని రోజులుగా నాగబాబు అసాధారణంగా మౌనం పాటించడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. రాజకీయ వ్యాఖ్యలు గానీ, ఎక్స్ లో పోస్టులు గానీ కనిపించకపోవడంతో మెగా అభిమానుల్లో కూడా అనుమానాలు మొదలయ్యాయి. ఈ మౌనం వెనుక కారణం ఇటీవల అసెంబ్లీలో నందమూరి బాలకృష్ణ,మెగాస్టార్ చిరంజీవిపై చేసిన వ్యాఖ్యలేనని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. సహజంగా నాగబాబు తన సోదరులపై ఎవరైనా విమర్శలు చేస్తే వెంటనే బాణాలు పేల్చే వ్యక్తి. బాలయ్య వ్యాఖ్యల తర్వాత కూడా నాగబాబు నుంచి ఒక్క మాటా రాకపోవడం అసాధారణం. గతంలో బాలకృష్ణపై నాగబాబు పలు సార్లు తెగబడ్డారు. కొన్ని సందర్భాల్లో నేరుగా పేరు..పేరునా విమర్శలు చేశారు. ఆ వీడియోలు ఇప్పుడు మళ్లీ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కానీ ఈసారి మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. ఒకవైపు కూటమి ప్రభుత్వం, మరోవైపు తన ఎమ్మెల్సీ స్థానం%౫% ఈ రెండు అంశాలు నాగబాబు పబ్లిక్‌గా స్పందించకుండా వెనక్కి తగ్గేలా చేశాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. చిరంజీవి ఫ్యాన్స్ హైదరాబాద్‌లో మీటింగ్ పెట్టినప్పుడు కూడా నాగబాబుకి తెలిసే జరిగిందట. ఆ సమయంలో కూడా ఆయన మాట్లాడకపోవడం ఫ్యాన్స్‌కు కాస్త షాక్ ఇచ్చింది. బాలయ్య వ్యాఖ్యల తర్వాత చిరంజీవి ఒక సాధారణ ప్రకటనతో సైలెంట్ అయ్యారు. కానీ ఫ్యాన్స్ మాత్రం సోషల్ మీడియాలో బాలయ్యపై దూకుడుగా కామెంట్లు చేశారు. కానీ నాగబాబు, పవన్ కల్యాణ్ ఇద్దరూ మాత్రం ఆ అంశంపై ఇప్పటివరకు ఒక్క మాట కూడా మాట్లాడలేదు. విదేశాల నుంచి చిరంజీవి వచ్చిన తర్వాత నాగబాబు భేటీ అయిన సందర్భంలో కూడా ఈ అంశం చర్చకు వచ్చినట్లు సమాచారం. ఆ సమయంలో చిరంజీవి ఆ విషయాన్ని వదిలేయాలని నాగబాబుకు సూచించారట. అందుకే నాగబాబు బాహ్యంగా ఎలాంటి స్పందన ఇవ్వకపోయినా, సన్నిహితుల దగ్గర తన ఆగ్రహాన్ని ప్రస్తావిస్తున్నారని చెబుతున్నారు. జనసేన ఇప్పుడు అధికార కూటమిలో భాగం కావడంతో, పెద్ద స్థాయిలో వివాదం రాకుండా నాగబాబు మౌనం పాటిస్తున్నారని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. అయితే మెగా అభిమానులు మాత్రం ఆయన బహిరంగంగా స్పందించాలనే డిమాండ్ చేస్తున్నారు. చిరంజీవిపై బాలయ్య చేసిన వ్యాఖ్యలు మరిచిపోలేకపోతున్న నాగబాబు తన సమయానికి రియాక్షన్ ఇస్తారో లేదో చూడాలి. ఈ మౌనం వెనుక రాజకీయ లెక్కలు ఎంత బలంగా ఉన్నాయో మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది.

# లయన్స్ సేవా యజ్ఞం లో భాగంగా మొక్కలు నాటిన లయన్స్ పెద్దలు





**విస్సన్నపేట,అక్టోబరు 14 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో మల్టిపుల్ కౌన్సిల్ చైర్ పర్సన్ లయన్ మేక శ్రీరాం సురేష్ , జిల్లా గవర్నర్ లయన్ వివిపిఎస్ ఆంజనేయులు ఏపీ లయన్స్ సేవా యజ్ఞంలో భాగంగా నరసాపురం హైస్కూల్ లో మొక్కలు నాటారు. విస్సన్నపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించబోవు కార్యక్రమాల్లో భాగంగా శ్రీ శ్రీ హాస్టల్ క్యాంపస్ నందు హెల్త్ కాంప్ ఆంధ్ర హాస్పటల్ భవానిపురం సౌజన్యంతో, సెయింట్ థెరిసా స్కూల్ విద్యార్థులకు ఐ స్క్రీనింగ్, నరసాపురం హైస్కూల్ నందు కళ్ళజోళ్ళు డిస్ట్రిబ్యూషన్, వికాస్ డిగ్రీ కళాశాల నందు కెరియర్ గైడెన్స్, బస్టాండ్ నందు అన్నదాన కార్యక్రమం, లయన్స్ మల్టీ సర్వీస్ కమ్యూనిటీ హాల్ నందు పేదలకు దుప్పట్లు పంపిణీ, రెడ్డిగూడెం వికాస్ మరియు గీతాంజలి స్కూల్ నందు కెరియర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా క్యాంపు నిర్వహించిన శ్రీ శ్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ




**విస్సన్నపేట,అక్టోబరు 14 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో శ్రీ శ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఆంధ్ర హాస్పటల్ గుండ సంబంధిత వ్యాధుల డాక్టర్ కామినేని అచ్యుత్ బాబు పరీక్షలు నిర్వహించి తగు సలహాలు ఇచ్చారు. దుహిత మల్టీ స్పెషాలిటీ డెంటల్ అండ్ ఇంపాక్ట్ సెంటర్ డాక్టర్ నల్లూరి శశిధర్, మ్యాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ డాక్టర్ ఎం డి అహ్మద్ కంటి సంబంధిత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ విద్యాసంస్థల డైరెక్టర్లు బి రాజేశ్వరరెడ్డి, పూర్ణ చంద్ర రెడ్డి వెంకట్, ఆర్ పి తదితరులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలు వాసవి క్లబ్ అవార్డుల పండుగ



**పిఠాపురం, అక్టోబరు 14 (వార్తాప్రభ) :** గొల్లప్రోలు వాసవి క్లబ్ అవార్డుల పండుగ ఘనంగా జరిగింది. గొల్లపూడి శిరిడి సాయి కళ్యాణ మండపం నందు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వి 210 రీజిన్ టు జోన్ సోషల్, గ్రంధి వారి రీకాన్ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 2 స్టార్ కెసిజిఎఫ్ పేకేటి సర్వేశ్వరరావు, అబ్జర్వర్ గా కమిడిచర్ల శంకర్, శ్రీకాంత్ చీఫ్ గెస్టుగా గోల్డెన్ స్టార్ కెసిజిఎఫ్ వలివేటి ప్రసాద్, ప్రత్యేక ఆహ్వానితులుగా కుసుమంచి పాపారావు ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్లు విచ్చేశారు. ముందుగా వాసవి అమ్మవారి జ్యోతి ప్రతిఫలం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించి,అనంతరం వాసవి అమ్మవారి ప్రార్థన గీతాన్ని ఆలపించారు.అనంతరం జాతీయ జెండా,వాసవి క్లబ్ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం కేదార్ శెట్టి సుశీల చలపతి సోషల్ జోన్ పరిధిలో అత్యుత్తమ సేవలో చేసిన క్లబ్బులకు అవార్డు అందజేశారు.లక్షన్న కన్యశ్రీ వైభోగం గ్రంధి వారిలో రికాన్లో 8 వాసవి క్లబ్బులకు అవార్డులు అందజేశారు. ముఖ్య అతిథులకు ఘన సత్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి అండ్ కెసిజిఎఫ్ నానేపల్లి బంగార్రాజు క్యాబినెట్ సెక్రటరీ సిల్వర్ స్టార్ మామిడిపాక సతీష్ క్యాబినెట్ ట్రెజరర్ కంచర్ల బాబు, వైస్ గవర్నర్ సమయమంతుల కృష్ణమోహన్ కోరిజన్ చైర్మన్ అద్దేపల్లి సత్తిరాజు, రీజియన్ సెక్రటరీ దంగేటి రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి లైసెన్స్ కలిగి ఉండాలి ఎస్సై సత్యనారాయణ



**తిరువూరు,అక్టోబరు 14 (వార్తాప్రభ) :** తిరువూరు బోసు బొమ్మ సెంటర్లో ద్విచక్ర వాహనాలకు అనుమతి పత్రాలు లేకుండా తిరుగుతున్న వాహనదాలను ఆపి తగు సూచనలు చేసిన ఎస్సై సత్యనారాయణ ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్స్ హెల్మెట్ కలిగి ఉండాలి హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణహాని జరక్కుండా హెల్మెట్ మనలను కాపాడుతుంది అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం పట్టణంలో వాహనాలు తనిఖీ నిర్వహిస్తున్నాము వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి ట్రాఫిక్ అంతరాయం కలిగించకూడదు దీపావళి పండుగ సందర్భంగా ఎవరైనా సరే గృహాలలో సొంతంగా దీపావళి సామాన్లు తయారు చేయరాదు ఎవరైనా అలా చేసి ఎడల చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించిన ఎస్ఐ సత్యనారాయణ

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఖాళీలను తక్షణమే భర్తీ చేయండి..

● గ్రామీణ ప్రాంతాల నర్సులకు రక్షణ కరువు ● ప్రభుత్వం స్పందించకుంటే ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తాం... ● సంఘాన్ని చీల్చేందుకు జరుగుతున్న కుట్రలను సహించం సహించబోము...

**విజయవాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం విధించిన మార్గదర్శకాలకు అనుగుణంగా సంఘం ఎన్నికలు నిర్వహించి, రాష్ట్రంలోని 13 జిల్లాలలో కార్యవర్గాలను సైతం ఏర్పాటు చేసుకుంటున్న తమ సంఘాన్ని చీల్చేందుకు జరుగుతున్న కుట్రలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నర్సుల అసోసియేషన్ అడ్డుకుంటుందని సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్. రాధమ్మ అన్నారు. గాంధీనగర్ లోని ఎన్జీవో హోం లో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నర్సులు ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు. గత ఏడాది అక్టోబర్ లో చట్టబద్ధంగా ఎన్నికలు జరుపుకొని ప్రభుత్వం నియమించిన ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ద్వారా ఏర్పడిన తమ విజ్ఞప్తిని ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ప్రధానంగా రాష్ట్రవ్యాప్తంగా నర్సులు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నప్పటికీ ప్రభుత్వ స్పందన నిరాశాజనకంగా ఉందన్నారు. అసోసియేషన్ ఏర్పడిన దగ్గర నుంచి గవర్నమెంట్ వారికి పదేపదే ప్రైమరీ హెల్త్ సెంటర్స్ లో పనిచేయుచున్న స్టాఫ్ నర్స్ ఇబ్బందులు తెలియజేస్తున్నామన్నారు. కానీ ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు ఫోర్త్ స్టాఫ్ ని ఇవ్వడానికి అదనపు సిబ్బందిని భర్తీ చేసేందుకు అవసరమైన నిధులు లేవని చెప్పడం సరైనది కాదన్నారు. మేము అసోసియేషన్ తరపున కనీసం లీవులు కి డే ఆఫ్ లకు అయినా పని దినాలు సర్దుబాటు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. గత కొంతకాలంగా 143 జీవో ప్రకారం అన్ని ప్రైమరీ హెల్త్ సెంటర్స్ రిఫ్లెక్సరింగ్ చేశారని గుర్తు చేశారు. అందులో ముగ్గురు స్టాఫ్ నర్సులను మాత్రమే కేటాయించారని తెలిపారు. వారిలో ఒకరు ఆఫ్ తీసుకుంటే మిగతా ఇద్దరూ 12 గంటలు చొప్పున డ్యూటీ చేయవలసి వస్తుంది ఒక్కొక్క సెంటర్లో ఒకరు స్టడీ లీవ్కు మెటర్నరీ సెలవులు తీసుకున్న సమయాల్లో మిగిలిన సిబ్బంది 24-7 పని చేయవలసి వస్తుందని, వారం రోజులు పని చేసి వారాంతపు సెలవు తీసుకోవడానికి కూడా అవకాశం లేకపోవడం మహిళలకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందని పేర్కొన్నారు. మారుమూల గ్రామాలలోని




ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రాత్రి వేళల్లో విధులు నిర్వహించే నర్సులకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. కొన్ని గ్రామీణ కొందరు మద్యం సేవించినవారు ఆరోగ్య కేంద్రాలపై రాళ్లు రువ్వడం వంటి ఘటనలు జరిగాయన్నారు. సంఘ ప్రధాన కార్యదర్శి ఎస్ కోటమ్మ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో తమ సంఘం తరపున పోటీ చేసి పరాజయం పాలైన డి. మంజులా దేవి అనే పేరు గల స్టాఫ్ నర్సు కర్నూలు హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న ఈమె నాయకురాలిగా చెప్పుకుంటున్నారని, కొంతమంది మంత్రులతో నర్సుల సమస్యలపై చర్చిస్తున్నట్లు చెప్పుకుంటున్నారని, ఈమెకు తమ సంఘంతో సంబంధం లేదని పేర్కొన్నారు. ఇలాంటి కొంతమంది ఉద్యోగులతో కొన్ని సంఘాలు తమ సంఘాన్ని చీల్చేందుకు చేస్తున్న కుట్రలను సహించబోమన్నారు. ఇలాంటి వారికి మద్దతు పలుకుతున్న కొంతమంది నాయకులు అక్రమ మార్గంలో నాయకులుగా ఎదగాలనుకుంటున్న వారికి అండగా నిలవడం బాధాకరమన్నారు. సమావేశంలో ఉపాధ్యక్షురాళ్లు పి. లత, వి.పి. చంద్రసాయి, జి. శాంతిభవాని, కొత్తపల్లి మంజేష్, పి. శాంతకుమారి, సంయుక్త కార్యదర్శిలు ఎం. దయావతమ్మ, వై. పద్మజ, డి. వరలక్ష్మి, జె. జ్యోతి, కార్యనిర్వాహక కార్యదర్శి పి జాన్సన్ రాణి, కోశాధికారి గంగాభవాని, తదితరులతో సహా రాష్ట్రంలోని 13 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవాలి : భాజపా డిమాండు



**కాకినాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) :** పెద్దాపురం మండలం రామేశంపేట గ్రామంలో విపరీతంగా మైనింగ్ జరుగుతోందని, అధికారులు జోక్యం చేసుకుని నిలువరించాలని భాజపా జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు డిమాండు చేశారు.స్థానిక రామారావు పేటలోని జిల్లా భాజపా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అక్రమ మైనింగ్ పై సంబంధిత శాఖ జిల్లా అధికారిని అడిగితే సరైన సమాధానం చెప్పలేదని ఆరోపించారు.గతంలో ఇందిరా గాంధీ, తదనంతరం ఎన్టీఆర్ అక్కడ ఉన్న 900ఎకరాల భూమిని దళితులకు ఇచ్చారన్నారు. పాలకులు, ప్రజాప్రతినిధులు దళితులను బెదిరించి దోపిడీ చేస్తున్నా జిల్లా స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.వైసీపీ ప్రభుత్వంలో ప్రారంభమైన దోపిడీ కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా ఆగలేదన్నారు.కేవలం 216ఎకరాల వరకే మైనింగ్ అనుమతులు ఇచ్చారని, అనుమతులు అతిక్రమించి దోపిడీ యథేచ్ఛగా కొనసాగుతోందన్నారు. దీనితో సామాన్య రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతూనే ఉందన్నారు.అక్కడ జరిగే అక్రమ మైనింగ్ కు అధికారులు సంబంధం లేదని తప్పించుకుంటున్నారన్నారు.ఎవరికీ సంబంధం లేకుండా ఎలా మైనింగ్ చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు.మైనింగ్ ఆపేవరకు బీజేపీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. మైనింగ్ అంశంలో ఏ రాజకీయ పార్టీల నేతలు ఉన్నా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.కార్యక్రమంలో ప్రత్తిపాడు భాజపా ఇంచార్జి కుండల సాయికుమార్ యాదవ్,చోడిశెట్టి రమేష్ జ్యోతుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కౌశల్ పోటీలను విజయవంతం చేయండి

**కాకినాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) :** జిల్లాలోని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కౌశల్ రాష్ట్రస్థాయి సైన్స్ ప్రతిభాన్వేషన పోటీలలో పాల్గొని జయప్రదం చేయాలని కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం సంబంధింత గోడపత్రాలను ఆవిష్కరించి వివరాలు వెల్లడించారు.భారతీయ విజ్ఞాన మండలి,సైన్స్ సిటి ఆఫ్ ఆంధ్రప్రదేశ్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఈ పోటిలను ఉచితంగా నిర్వహిస్తు జిల్లా,రాష్ట్ర స్థాయిలో విజేతలకు నగదు బహుమతులు, జ్ఞాపికలు, ప్రసంస పాత్రలు అందిస్తున్నారు. ఈ నెల 23 వ తేదిలోగ అన్ లైన్ లో విద్యార్థుల వివరాలు నమెదు చేసుకోవాలి.

**పోటీ వివరాలు:** క్విజ్ పోటీలు 8, 9, 10 తరగతుల వారికి ఉంటాయి. నవంబర్ 1, 2, 3 తేదీలలో పాఠశాల స్థాయిలో నిర్వహించే ఈ పోటీలకు తరగతికి ముగ్గురు చొప్పున మాత్రమే పాల్గొనాలి. పోస్టర్ పోటీలకు 9వ తరగతి వారికి పోస్టర్-1, 8వ తరగతి వారికి పోస్టర్-2 పోటీలలో అర్హులు. రీల్స్ పోటీలకు 10వ తరగతి విద్యార్థులు మాత్రమే అర్హులు.

**ఎంపిక ప్రక్రియ:** పోటీలలో పాల్గొన్నవారు పాఠశాల స్థాయిలో ప్రతి తరగతి నుంచి క్విజ్, పోస్టర్, రీల్స్‌కు ఇద్దరు చొప్పున విజేతలను జిల్లా



స్థాయికి ఎంపిక చేస్తారు.వీరి నుంచి ప్రతి ఈవెంట్‌కు ఇద్దరు చొప్పున రాష్ట్ర స్థాయికి వెళ్తారు. రాష్ట్రస్థాయి పోటీలు డిసెంబర్ 27న తిరుపతిలో భారతీయ విజ్ఞాన జాతీయ సమ్మేళనంలో జరుగుతాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి ఎం.శ్రీనివాస్ వినీల్, కౌశల్ జిల్లా సమన్వయ కర్త కేసరి శ్రీనివాసరావు, కౌశల్ జాయింట్ కో-ఆర్డినేటర్ పి.మెహన్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ చలపతి, ప్రధానకార్యదర్శి సి.హెచ్ ఎన్.శ్రీనివాస్, వి.వి.ఎం జిల్లా సమన్వయకర్త డి.శివప్రసాద్ పాల్గొన్నారు.

# డా.కాకుమాను వెంకట వేణుకు ప్రింట్ మీడియా జర్నలిజంలో నేషనల్ ఎచీవర్స్ అవార్డ్-2025

-బెంగళూరు సౌత్ ఇండియా ఫిలిం స్టార్స్ చే ప్రధానం

**అమరావతి/విశాఖపట్నం,అక్టోబరు 14 (వార్తాప్రభ) :** ఎడిటర్ అండ్ పబ్లిషర్ డాక్టర్ వెంకట వేణు కాకుమాను ప్రింట్ మీడియా జర్నలిజం నుండి నేషనల్ ఎచీవర్స్ అవార్డ్-2025 అందుకున్నారు. గ్లోబల్ ఎంటర్ప్రైజెస్ వారు బెంగుళూరులో రవీంద్ర కళాక్షేత్ర టౌన్ హాల్ నందు సోమవారం నిర్వహించిన నేషనల్ ఎచీవర్స్ అవార్డ్స్ 2025 లో విశాఖ నగరానికి చెందిన ఎడిటర్ అండ్ పబ్లిషర్, ఆర్టిఏ యాక్టివిస్ట్, విభిన్న సామాజిక సేవా



సంస్థల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ వెంకట వేణు కాకుమానుకు ప్రింట్ మీడియా జర్నలిజం విభాగం నుండి జాతీయస్థాయిలో బెస్ట్ ఎచీవర్ అవార్డు2025ను హాస్యనటులు, రచయిత మైసూర్ రామానంద్, సౌత్ ఇండియా శాండిల్ హుడ్ హీరో సుప్రీం హీరో భార్గవ్, ప్రముఖ సినీ నటులు, డాన్స్ కొరియోగ్రాఫర్ డాని కనకరాజ్ ఇతర ప్రముఖులచే అందుకున్నారు. ఈ అవార్డును ప్రధానం చేసిన ముఖ్య అతిథి హాస్యనటులు, రచయిత మైసూర్ రామానంద్ మాట్లాడుతూ జర్నలిజం ఇతర సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకునే బాధ్యత మీపై మరింత పెరిగిందని దానికి అనుగుణంగా మీరు నైపుణ్య అభివృద్ధిని మరింత మెరుగుపరచుకొని జర్నలిజం విభాగం లోనే కాకుండా సామాజిక రంగాలలో కూడా మరింత అభివృద్ధి చెందాలని తెలుపుతూ శుభాభినందనలు తెలిపారు. ఇతర ప్రముఖులు సినీ హీరో భార్గవ్ తదితరులు వేణు ను అభినందించారు. ఈ నేషనల్ ఎచీవర్స్ అవార్డు 2025 పొందిన సందర్భంగా డాక్టర్ కాకుమాను వెంకట వేణు మాట్లాడుతూ రాష్ట్రంలోని జర్నలిస్టులకు పబ్లిషర్స్ , ఎడిటర్స్ ఇతర అన్ని సామాజిక రంగాలలో నా వంతు నిరంతరం సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.పాత్రికేయ మిత్రులకు, స్నేహితులకు, అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ అవార్డును నా సోదరా సహోదరులు పాత్రికేయ మిత్రులకు అంకితం చేస్తూ రాబోయే కాలంలో మీడియా రంగంలో తనపై ఉన్న/ ఉంచిన నమ్మకాన్ని వమ్ముకానివ్వకుండా జర్నలిజం వ్యవస్థలో అన్ని విభాగాలలో పనిచేస్తున్న వివిధ హోదాలలో ఉన్న జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తానని ఈ సందర్భంగా చెప్పారు. "జాతీయ సాధకుల అవార్డు2025" ప్రధానం చేసిన గ్లోబల్ ఎంటర్ప్రైజెస్ బెంగళూరు వారికి, కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖుల అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గీతా గోవిందం సేవా సమితి అధ్యక్షులుగా బాలగుర్రప్ప యాదవ్

**తిరుపతి,అక్టోబరు 14 (వార్తాప్రభ) :** గత నాలుగు సంవత్సరాల క్రితం పురుడు పోసుకున్న గీతా గోవిందం సేవా సమితి దినదినాభివృద్ధి చెందుతూ నేడు యాభై మందికి పైగా సభ్యులతో బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్నది. ఇందులో భాగంగా గీతా గోవిందం సేవా సమితి కార్యక్రమాలు ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలు మరింతగా విస్తృతపరిచేందుకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఇందుకుగాను స్థానిక ఓ ప్రైవేట్ హోటల్లో గీతా గోవిందం సేవా సమితి సభ్యులతో జరిగిన సమావేశంలో అందరూ కలిసి ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. గీతా గోవిందం సేవా సమితి అధ్యక్షులుగా బాలగురప్ప, ఉపాధ్యక్షులుగా డా.వెంకట రమణ, కార్యదర్శిగా కె. గుణశేఖర్, కోశాధికారిగా బి. మధుసూదన్, కార్యనిర్వాహక కార్యదర్శిలుగా సి.మునీంద్రన్, డాక్టర్ శ్రీధర్, హరికృష్ణ ,పద్మావతి లను ఎన్నుకున్నారు. వీరితోపాటు మరో పది మందిని కార్యనిర్వాహక మండలి సభ్యులుగా ఎన్నుకోవడం జరిగినట్లు గీతా గోవిందం సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దామోదర్ రావు



యాదవ్ తెలియజేశారు. అనంతరం అధ్యక్షులుగా ప్రమాణస్వీకారం చేసిన బాల గుర్రప్ప యాదవ్ మాట్లాడుతూ మిత్ర వర్గంతో ,సభ్యుల సహాయ సహకారాలతో నా కున్న గత అనుభవం,పరిచయాలతో గీతా గోవిందం సేవా సమితి ను దశ దిశలా వ్యాప్తి చేస్తూ జాతికే కాక బడుగు, బలహీన వర్గాలకు వెలకట్ట లేని సేవ చెయ్యగలవాడను అని ఆయన తెలియజేశారు. తనపై నమ్మకంతో విశ్వాసం ఉంచి బలపరిచిన తోటి సభ్యులకు , అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గంతోపాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# హౌసింగ్ లేఅవుట్ లో సమస్యలు పరిష్కరించండి

-ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ కు మొరపెట్టుకున్న కాలనీవాసులు



**జి.కొండూరు,అక్టోబరు 14 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలం,జి.కొండూరు గ్రామ శివారు 30వ జాతీయ రహదారి బైపాస్ సమీపంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ కు సంబంధించి లేఅవుట్ లో కొంతమంది లబ్ధిదారులు ఇల్లు కట్టుకొని నివాసం ఉంటున్నారు.ఆ లేఅవుట్ లో పారిశుధ్య సమస్యలు జఠిలం కావడంతో కాలనీ వాసులు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లి ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ ను కలిశారు.కాలనీలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కోరారు. వర్షం వస్తే పొలాల్లో నీరు రోడ్లపైకి వస్తున్నాయని, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో దోమల ఉద్ధృతి పెరిగి అనారోగ్యం పాలవుతున్నామని ఎంపీపీ ముందు ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీపీ లక్ష్మి తిరుపతమ్మ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.

# అన్నదానం కు 56 వేల 166/ రూపాయలు విరాళం



**పెనుగంచిప్రోలు, అక్టోబరు 14 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం లో జరుగు అన్నదానం కు తెలంగాణ రాష్ట్రం, హైదరాబాదు నగరం, రామచంద్రపురం వాస్తవ్యులు తాళ్లూరి అనిల్ కుమార్, కల్పనా దంపతులు వారి కుమార్తెలు భవిష్య, తన్విక పేర్లపై శ్రీ అమ్మ వారి నిత్య అన్న ప్రసాద వితరణకు విరాళముగా 56,166 రూపాయలు ఆలయ సూపర్నెంట్ లక్ష్మణ్, ఆలయ ఇన్స్పెక్టర్లు బద్దుల కృష్ణమోహన్, తుంగ శశికపూర్ల సమక్షంలో అందజేశారు.వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం అమ్మవారి శేష వస్త్రములు తీర్థప్రసాదములు అందజేశారు.

# కిడ్నీ బాధితునికి వైసీపీ నేత కుంచే రమణారావు ఆర్థిక సాయం



**అమలాపురం, అక్టోబరు 14 (వార్తాప్రభ) :** ఉప్పలగుప్తం మండలం, సరిపల్లి కి చెందిన గెడ్డం రాంబాబు కిడ్నీ సమస్యతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైసిపి నేత,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు కిడ్నీ బాధితుడు రామ్మోహన్ రావు వైద్యానికి ఆర్థిక సాయం అందించారు.అమలాపురం లోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయం లో గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావు రూ.20 వేలు చెక్ ను రామ్మోహన్ రావు అతని తల్లి వెంకటలక్ష్మికి అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ రమణారావుకు రాంబాబు అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గెడ్డం సుబ్బారావు,పరమట పండు,కాట్రు మధు, వైసీపీ నాయకులు పందిరి సుబ్బరాజు, నేరేడుమిల్లి శ్రీను,నేలపూడి సుగంధ కుమార్,గంటా లక్ష్మి ప్రసాద్,గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# కృత్రిమ కాళ్లు, కాలీఫర్సు కొరకు దరఖాస్తు చేసుకోండి-చిగురుపాటి విమల



**మైలవరం,అక్టోబరు 14 (వార్తాప్రభ) :** ఉచితంగా జైపూర్ కృత్రిమ కాళ్లు మరియు కాలీఫర్సు కొరకు అంగవైకల్యం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని విజయవాడ సుధీక్షణ్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ చిగురుపాటి విమల మంగళవారం ప్రకటనలో తెలిపారు.మైలవరం నియోజకవర్గ ప్రాంత ప్రజలు మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధ ని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. యాక్సిడెంటల్ గా,షుగరు వలన లేదా పుట్టుకతో కాళ్లు లేని వారు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని వెల్లడించారు. మరిన్ని వివరాలకోసం ఫోన్ నెంబర్ :9666892583 ని సంప్రదించాలని కోరారు.

# సీ.ఆర్.డీ.ఏ. భవనం వద్ద టీడీపీ నేత లగడపాటి



**పెనుగంచిప్రోలు,అక్టోబరు 14 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ యు వ నాయకులు లగడపాటి ప్రవీణ్ సోమవారం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన సీ ఆర్ డీ ఏ భవనం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ అమరావతి అభివృద్ధి యాత్ర మొదలైనదనీ చంద్రబాబు నాయకత్వం లో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందన్నారు. చంద్రబాబు ముఖ్య మంత్రి గా ఇంకా 10 సంవత్సరాలు ఉంటే మన రాష్ట్రం సింగపూర్ లా అభివృద్ధి చెందుద్ది అని లగడపాటి ప్రవీణ్ పేర్కొన్నారు.

# ఆర్ అండ్ బి అధికారుల జాడ ఎక్కడ ?

● దంతాలపల్లి నుండి సూర్యాపేట వెళ్లే మెయిన్ రహదారి గుంతలమయం ● పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు ● ఈ అంశంపై స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ స్పందించాలని కోరుతున్న ప్రయాణికులు





**దంతాలపల్లి అక్టోబర్ 14 (వార్తా ప్రభ)**దంతాలపల్లి మండల కేంద్రం నుండి సూర్యాపేట వెళ్లే మెయిన్ రహదారిపై గుంతలు పడి ప్రయాణికులకు ప్రమాదకారిగా మారిన ఆర్ అండ్ బి అధికారులకు చీమకుట్టినట్లు లేకపోవడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం మూలంగా అధికారులు ఉన్నట్టా లేనట్టా అని స్థానికులు బావాటంగా చర్చించుకుంటున్నారు. రాత్రిపూట ప్రయాణం చేయాలంటే ఎవరికి ఎక్కడ ప్రమాదం పొంచి ఉందో తెలియని దిక్కుతోచని స్థితిలో ప్రయాణికులు ఇక్కట్లు పడుతున్నారు. కానీ అధికారులు మాత్రం మొద్దు నిద్ర వినడం లేదు, దంతాలపల్లి మండల కేంద్రం కావడంతో చుట్టుపక్కల గ్రామాలు ప్రజలు ఈ మెయిన్ రహదారి పైన నిత్యం ప్రయాణం చేస్తూ ఉంటారు. ఇలాంటి సమయంలో రహదారి ప్రయాణికుల ప్రాణాలకు ప్రమాదకారిగా మారడంతో, ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు తర్జనభరిజన అవుతున్నారు. అటు అధికారులు గానీ ఇటు ప్రజాప్రతినిలు గాని పట్టించుకోకపోవడంతో ప్రయాణికుల పరిస్థితి "మూల్గే నక్క మీద తాటి పండు పడ్డట్టుగా"మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ప్రజా పాలన అంటూ ప్రగల్భాలు పలుకుతుంది తప్ప ప్రజల భద్రతను సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని ప్రజలు నివ్వరపోతున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి దంతాలపల్లి మండల కేంద్రం నుండి సూర్యాపేటకు వెళ్లే రహదారి నీ పునర్నిర్మానం చేపట్టి స్థానిక ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

## అక్టోబర్ 18న, గ్రూప్ 2 విజేతలకు సీఎం చే నియామక పత్రాలు అందజేత



**హైదరాబాద్,అక్టోబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్-2 అభ్యర్థులకు ఈనెల 18 తేదీన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చే నియామక పత్రాలు అందించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు వెల్లడించారు. 18 తేదీ సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించనున్న ఈ కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం సి.ఎస్. సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రూప్-2 ద్వారా ఎంపికైన 783 మంది అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందిస్తారని తెలిపారు. వీరిలో దాదాపు 16 శాఖలకు చెందిన అభ్యర్థులు ఉన్నారని. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులందరినీ ఆహ్వానిస్తున్నట్లు సి.ఎస్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అభ్యర్థితో పాటు వారి కుటుంబ సభ్యులను సాయంత్రం 4 గంటల లోపు శిల్పకళా వేదికలో అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నియామకాల్లో అత్యధికంగా, సాధారణ పరిపాలన, రెవిన్యూ, వాణిజ్య పన్నుల శాఖ, ఎక్సైజ్ శాఖ, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నందున, రెవిన్యూ, హెూం, జిఎడి కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సి.ఎస్. ఆదేశించారు. నియామక పత్రాలు పొందే అభ్యర్థులు రాబోయే 30 సంవత్సరాలలో సర్వీస్ లో ఉంటారు కాబట్టి, వీరికి ప్రభుత్వ సర్వీస్ పట్ల ఉన్నత భావన కలిగేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్య కార్యదర్శులు బెనహర్ మహేష్ దత్ ఎక్కా, రిజ్వి, సందీప్ కుమార్ సుల్తానియా, కార్యదర్శులు లోకేష్ కుమార్, టీకే శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక తదితర అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ వినీత్ ని కలిసిన పబ్లిక్ ప్రాసికూటర్లు

**నారాయణపేట అక్టోబర్ 14 వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లా నూతన ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ని మంగళవారం రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఆకుల బాలప్ప, మేనుశ్రీ, ప్రభాకర్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ మరియు న్యాయ వ్యవస్థ మధ్య సత్సంబంధాలు కొనసాగి, కేసులు త్వరితగతిన పరిష్కారం కావడంలో సమన్వయం కీలకమని, కేసులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చూడాలని ఎస్పీ తెలిపారు. న్యాయ వ్యవస్థలో పీపీలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని, వారితో సమన్వయాన్ని మరింత బలోపేతం చేస్తామని ఎస్పీ పేర్కొన్నారు

# అధునాతన బ్రాంకో స్కోపిక్ క్రయో - అడిషన్ టెక్నిక్ విధానంలో ఊపిరితిత్తుల చికిత్స

● పనితీరు ఆగిపోయిన ఊపిరితిత్తుల సంక్లిష్ట కేసులో విజయవంతంగా చికిత్స అందించిన హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం, అక్టోబర్ 14... భద్రాద్రి జిల్లా నివాసి శ్యామల రేణుక అనే 54 ఏళ్ల పేసెంట్ కు హెమోప్టిసిస్ తో ఎడమ ఊపిరితిత్తుల పనితీరు ఆగిపోయిన నేపథ్యంలో అరుదైన - సంక్లిష్టమైన కేసును హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్స్ విజయవంతంగా చికిత్స అందించింది. దీనికి సంబందించిన వివరాలను కొత్తగూడెం శ్రీ కృష్ణ ఇన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ బృందం తెలిపారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ పల్మోనాలజీ %ఒ% స్లీప్ మెడిసిన్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ కిషన్ శ్రీకాంత్ జువ్వా మాట్లాడుతు పేషెంట్కు తీవ్రమైన జ్వరం, శ్వాస ఆడకపోవడం, కఫంతో దగ్గు పది రోజులకు పైగా హెమోప్టిన్స్ సమస్య ఉన్నాయని తమ ఆసుపత్రిలో చేరిన తర్వాత, ఛాతీ ఎక్స్-రే, అల్ట్రాసౌండ్ మరియు సీటి థొరాసిక్ యాంజియోగ్రఫీతో సహా వివరణాత్మక వైద్య పరీక్షలు తేలికపాటి చేయగా ప్లూరల్ మరియు పెరికార్డియల్ ఎఫ్యూషన్తో ఎడను ఊపిరితిత్తులు పూర్తిగా పనితీరు ఆగిపోయి, దీర్ఘకాలిక వ్యాధుల వలన రక్తహీనత మరియు తీవ్రమైన మూత్రపిండాల గాయం వలన పేపేంట్ పరిస్థితి మరింత క్లిష్టంగా మారినట్టు గుర్తించామని, డాక్టర్ శ్రీకాంత్ జువ్వా మరియు అతని బృందం క్రయో అడెషన్ టెక్నాలజీని ఉపయోగించి చికిత్సా బ్రోంకోస్కోపీని నిర్వహించి, ట్రాకియోబ్రోన్సియల్ ట్రీను అడ్డుకునే పెద్ద గడ్డలు మరియు స్రావాలను తొలగించి, ఊపిరితిత్తులు విజయవంతంగా తిరిగి విస్తరించడానికి వీలు కల్పించారన్నారు. ఈ ప్రక్రియ తర్వాత, పీపెంట్ కు యాంటీబయాటిక్స్, ఛాతీ ఫిజియోథెరపీ మరియు ప్రోత్సాహక స్పిరోమెట్రీతో చికిత్స అందించారు. ఆమెకు గణనీయమైన మెరుగుదల కనిపించింది. మరియు స్థిరమైన స్థితిలో డిశ్చార్జ్ చేసినట్టు తెలిపారు. "ఈ కేసు సంక్లిష్టమైన వాయుమార్గ అడ్డంకులను నిర్వహించడంలో ప్రారంభ రోగ నిర్ధారణ మరియు అదునాతన బ్రోంకోస్కోపిక్ పద్ధతుల యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. క్రయో-అడిషన్ వంటి ఆధునిక ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ సాధనాలతో, ఓపెన్ సర్జరీ అవసరం లేకుండానే మనం ఊపిరితిత్తుల పనితీరును సురక్షితంగా మరియు సమర్ధవంతంగా పునరుద్ధరించగలము, "అని హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ లోని కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్ డాక్టర్ కిషన్ శ్రీకాంత్ జువ్వా అన్నారు. రేణుక పూర్తిగా కోలుకునేలా పల్మోనాలజీ మరియు కార్డియాలజీ విభాగాలతో తదుపరి సంరక్షణను కొనసాగిస్తారు.

**యశోద హాస్పిటల్స్ గురించి** గత 30 సంవత్సరాలుగా హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 4 బ్రాంచ్ లు (సికింద్రాబాద్, సోమాజిగూడ మరియు మలకపెట్, హైటెక్ సిటీ) 4 వేల పడకలు కలిగి ఉన్న అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వైద్య అవసరాలకు అనుగుణంగా అనుభవంతులైన వైద్యులచే, అధునాతన సాంకేతికతలతో ఇప్పుడు అందరికీ చేరువలో కార్పొరేట్ వైద్య సేవలు. చురుకైన నాయకత్వం మరియు బలమైన నిర్వహణ వైద్య చికిత్సలో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను అందించే అత్యుత్తమ కేంద్రంగా యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అభివృద్ధి చెందింది. పేషంట్ అవసరాలకు అనుగుణంగా అనునిత్యం మార్గనిర్దేశం చేయబడుతుంది అరుదైన మరియు సంక్లిష్టమైన విధానాలకు కూడా సంపూర్ణ మిళిత విప్లవాత్మక సాంకేతికత ద్వారా చికిత్సలను అందిస్తుంది. యశోద గ్రూప్ మెడిసిన్ మరియు సర్జరీకి సంబంధించిన ప్రతి స్పెషాలిటీ మరియు సబ్ స్పెషాలిటీలో అదునాతన రోగనిర్ధారణ మరియు చికిత్సా సంరక్షణను అందించడం ద్వారా వైద్య నైపుణ్యం మరియు అధునాతన విధానాలను నిర్వహిస్తుంది. భారతదేశంలోనే అతిపెద్ద వైద్య సదుపాయాలలో ఒకటిగా భావిస్తున్న తెలంగాణలోని హైదరాబాద్లో 4000 పడకల సామర్థ్యంతో 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. సరసమైన ఖర్చులతో యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుంది.

# ప్రధాని మోడీ చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని ఓటర్లకు వివరిద్దాం.

***బిజెపి బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి***



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 14 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రామ్ గుడా లో బీజేపీ కార్యాలయం లో బిజెపి బూత్ కమిటీ సభ్యుల సమావేశానికి ముఖ్య అతిథిగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి హాజరైనారు. ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో యువత,బిజెపి కార్యకర్తలు,నాయకులు బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికలపై బూత్ కమిటీ సభ్యులు చేపట్టవలసిన కార్యక్రమాలను,బిజెపి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు బూత్ స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం పై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టడంతో పాటు బూత్ స్థాయిలో ప్రతి ఓటర్ ను కలవాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించాలని తెలిపారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెల్లాలని కార్యకర్తలకు సూచించారు. ఎన్నికలు గెలవాలంటే బూత్ కమిటీల పనితీరు మెరుగుగా ఉండాలని అభిప్రాయపడ్డారు. రెండు పార్టీల పాలనలో ప్రజలు విసిగిపోయి బిజెపి వైపు చూస్తున్నారు. ఈసారి జూబ్లీహిల్స్ గడ్డపై కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. క్షేత్ర స్థాయిలో కష్టపడ్డ వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని అలా కష్టపడ్డ వారిని ఈ బూత్ స్థాయిలో నియమించడం జరిగిందని తెలిపారు. పదవులు దక్కించుకున్న వారికి అభినందనలు తెలుపుతూ వారికి నియామక పత్రాలు అందజేశారు. ఓ బి సి మోర్చా అధ్యక్షులు రాకేష్,ఉపాధ్యక్షులు కులదీప్ సింగ్,ఎగ్జిక్యూటివ్ నెంబర్ సునీల్ సింగ్,ఎస్టీ మోర్చా అధ్యక్షులు శ్యామ్ రాథోడ్,ఉపాధ్యక్షులు నర్సింగ్ నాయక్,జనరల్ సెక్రెటరీ శ్రీశైలం,ఎస్సీ మోర్చా అధ్యక్షులు గోపాల్,జనరల్ సెక్రెటరీ సహదేవ్, ట్రెజరర్ సాయినాథ్,బీజేవైఎం ఉపాధ్యక్షులు వంశీ గౌడ్,విక్రమ్ గౌడ్,జనరల్ సెక్రెటరీ విష్ణు,రాకేష్ గౌడ్,సెక్రెటరీ జ్ఞానేశ్వర్, ట్రెజరర్ సాయితేజ. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీన్,మాదాపూర్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్,రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్,రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్,మాజీ అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్, సీనియర్ నాయకురాలు వరలక్ష్మి ధీరజ్,ఉద యలక్ష్మి,అసవరి,సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి,నరసింహారావు, సురేష్,అశోక్,సంజీవ,నరేందర్ ముదిరాజ్,నరేందర్ యాడ్, శ్యామ్ యాదవ్,కిషన్ గౌలి,బబ్లూ సింగ్,దినేష్ యాదవ్,శ్రీకాంత్ రెడ్డి, సుమన్,ప్రకాశ్,సామ్రాట్ గౌడ్,శ్రీను,రాజు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను వసూలను అత్యంత పకడ్బందీగా వేగంగా చేయండి

**అధికారులకు జోనల్ కమిషనర్ ఆదేశం**




**శేరిలింగంపల్లి,అక్టోబర్ 14 (వార్తాప్రభ)**:బల్దియాలో తగు ప్రాధాన్యత కలిగిన శేరిలింగంపల్లి జోన్లో ఆస్థి పన్ను వసూళ్లను అత్యంత పకడ్బందీగా వసూలు చేయాలని జోనల్ కమీషనర్ హేమంత్ బోర?డే పేర్కొన్నారు. ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాన్ని గడువులోగా వంద శాతం చేరుకోవాలని ఆదేశించారు. కొన్ని డాకెట్స్?లలో సాధారణ పురోగతి నమోదవుతున్నదని వాటిల్లో సిబ్బంది మరింత కృషి చేయాలన్నారు. జోన్ పరిధిలో ఆస్థిపన్ను వసూళ్ల పురోగతిపై డీసీలు,పన్ను విభాగం ఏఎంసీలు,ట్యాక్స్ ఇన్స్పెక్టర్లుతో జోనల్ కమీషనర్ హేమంత్ బోర?డే మంగళవారం జోనల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జోన్ పరిధిలోని శేరిలింగంపల్లి, చందానగర్,పటాన్‌చెరు ఆర్సీపూర్ సర్కిళ్ల వారీగా ఇచ్చిన లక్ష్యంతో పాటు చేరుకున్న లక్ష్యాన్ని 34 డాకెట్ల వారీగా సమీక్షించారు. అనంతరం జడ్సీ హేమంత్ బోర?డే మాట్లాడుతూ 2025-26 ఆర్థికక సంవత్సరానికి గాను రూ. 557.25 కోట్ల లక్ష్యం నిర్ధరణ కాగా ...ఇప్పటి వరకు రూ. 326.58 కోట్ల వసూళ్ల లక్ష్యాన్ని చేరుకున్నట్లు పేర్కొన్నారు. వేడుకలు,పలు ఎన్నికలు,పండుగల నేపథ్యంలో కొంత మేర పన్ను వసూళ్ల పురోగతి మందగించిందని,ఇక నుంచి ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని జడ్సీ సూచించారు. ప్రధానంగా శేరిలింగంపల్లి,చందానగర్ సర్కిళ్లు మరింత పురోగతిని చూపించాలని ఆదేశించారు. కొన్ని డాకెట్లలో పన్ను వసూళు ఆశాజనకంగా లేవని,సంబంధిత ఏఎంసీలు పకడ్బందీ పర్యవేక్షణ చేపట్టి వేగవంతం అయ్యేలా చూడాలని జడ్సీ హేమంత్ బోర?డే ఐఎఎస్ ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు మరో అయిదున్నర నెలలే ఉన్నందున ఆస్థిపన్ను వసూళ్ల వంద శాతం లక్ష్యాన్ని గడువులోగానే చేరుకోవాలని స్పష్టం చేసారు. ఇక నుంచి ఈ ప్రక్రియపై నిరంతరం సమీక్షలు చేపడతామని,అలసత్వం ప్రదర్శిస్తే ఊరుకోబోమని జోనల్ కమీషనర్ హేమంత్ బోరడ్ ఐఎఎస్ పేర్కొన్నారు. ఆస్థిపన్ను వసూళ్లపై అభివృద్ధి పనులు ఆధారపడి ఉన్నందున సిబ్బంది మరింత మెరుగైన పనితీరును కనబరచాలన్నారు.

# జిల్లా పరిధిలోని యువతకు, ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిలిమ్ పోటీలకు ఆహ్వానం

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**




**జగిత్యాల,అక్టోబర్ 14(వార్తాప్రభ)**శాంతి భద్రతల మరియు సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి, పోరాడి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21 నాడు జరుగు పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ రిలేటెడ్ అంశం పై ఫోటో గ్రఫీ, షార్ట్ ఫిలిం తీయడానికి జిల్లాలో ఆసక్తి గల యువతక ఔత్సహిక ఫోటో గ్రాఫర్లు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే తీసిన (3) ఫోటోలు,తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 23 వ తేదీ సాయంత్రంలోగా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో అందజేయాలన్నారు. ఇట్టి షార్ట్ ఫిలిం 3 నిమిషాలు మించకూడదు, 10 %ఇ% 8 సైజ్ ఫోటోలను, షార్ట్ ఫిలింను పెన్ డ్రైవ్ లో మీ యొక్క పూర్తి వివరాలతో అందజేయలని,జిల్లా స్థాయిలో సెలెక్ట్ అయిన మూడు షార్ట్ ఫిలింలను, ఫోటోలను రాష్ట్ర స్థాయి పోటీల గురించి డీజీపీ ఆఫీస్ హైదరాబాదుకు పంపించడం జరుగుతుందన్నారు.

## వార్తా ప్రభ హైదరాబాద్

# మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**శాసనసభ్యులు అరికెపూడి గాంధీ వెల్లడి**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 14 (వార్తాప్రభ)**:మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖానమేట్ లో 2000 గజాల లో రూ.1 కోటి 68 లక్షల 45 వేల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా నిర్మించబోయే మైనారిటీ మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకై కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్,హమీద్ పటేల్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైనార్టీ సమాజం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారు అని,అనేక సంక్షేమ పథకాలతో అలరిస్తున్నారు అని , ముస్లిం సమాజం కోసం అందరికి అందుబాటులో ఉండే విదంగా,అన్ని హంగుల తో,సకల సౌకర్యాలతో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ను 2000 గజలలో నిర్మించడం జరుగుతుంది అని,శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. అన్ని రకాల మౌళిక వసతులు కలిపిస్తామని, మీకు ఎల్లవేళలో అందుబాటులో ఉంటానని,ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, మైనారిటీ సోదరులు,నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇద్దరూ కవలలను హత్య చేసి తాను ఆత్మహత్య చేసుకున్న తల్లి

**కుటుంబ కలహాలే కారణంగా అనుమానిస్తున్నా పోలీసులు**

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 14, (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పద్మా నగర్ ఫేస్ 1 లో ఘోరమైన ఘటన చోటుచేసుకుంది. పద్మా నగర్ ఫేస్ వన్ లో నివాసముంటున్న సాయి లక్ష్మి (27) తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల సమయంలో తన సంతానమైన ఇద్దరు కవల పిల్లలను గొంతు నిలిమి హతమార్చి అనంతరం మూడు అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు ప్రాథమిక దర్యాప్తులో భార్యాభర్తల మధ్య కలహాలే ఈ విషయానికి కారణమై ఉంటాయని పోలీసులు అనుమానిస్తున్నారు ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# బీసీ రిజర్వేషన్ లపై బంద్ కు సిపిఐ సంపూర్ణ మద్దత్తు

**సిపిఐ జిల్లా కార్యదర్శి, ఉమా మహేష్**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 14, (వార్తాప్రభ)** : బీసీ రిజర్వేషన్ లను అమలు చెయ్యాలని ప్రజలంతా కోరుతున్న సందర్భంలో బీసీ రిజర్వేషన్ లపై హైకోర్టు స్టే ఇవ్వడం తగదని వెంటనే రిజర్వేషన్ లను కల్పించాలని కోరుతూ ఈ నెల 18 నాడు బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన బంద్ లో సిపిఐ జిల్లా శ్రేణులన్నీ పాల్గొని జయప్రదం చెయ్యాలని సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ లు అమలు చెయ్యాలని ప్రజలు రాష్ట్రాలు కోరుతుంటే బీజేపీ ప్రభుత్వం నిమ్మకనిరేతినట్లు వ్యవహారిస్తుందని అన్నారు, ఇప్పుడు బీజేపీ అసలు స్వరూపం బయటపడుతుందని అన్నారు. అగ్రవర్ణ కులాల వెనుకబడిన వారికీ ఏ రాష్ట్రం కానీ,ప్రజలు కానీ అడగలేదని,ఎక్కడా ధర్నాలు కానీ నిరసనలు జరగలేదని కానీ బీజేపీ ప్రభుత్వం 10 శాతం కూడా లేనివారికీ 10 శాతం రిజర్వేషన్ లు ఇచ్చి పార్లమెంట్ లో అమోదింప చేసుకొని సుప్రీమ్ కోర్టు విధించిన 50 శాతం పరిమితి కూడా మించిపోయిందని, ఇది బీజేపీ కి అగ్రవర్ణాలకు ఇచ్చే సహకారమని కానీ బీసీ లు అడిగితే మాత్రం చేయడం లేదని, ఇప్పటికైనా బీజేపీ నాటకాలు మానేసి బీసీ బిల్లును పార్లమెంట్ లో అమోదించాలని, లేనిపక్షంలో బీసీ లు బీజేపీ ని రానున్న ఎన్నికల్లో తిరస్కరిస్తారని అన్నారు. బీసీ రిజర్వేషన్ లు అమలు అయ్యేంత వరకు సిపిఐ కార్యకర్తలు పోరాటాలకు నాయకత్వం వహించాలని కోరారు.

# ఎడిటోరియల్

## కూటమి ఎంపీతో వైసీపీకి చెలగాటమేనా ?

రాజకీయాల్లో ఎవరు ఎపుడు ఏమిటి ఎలా తమ ప్రభావాన్ని చూపిస్తారు అన్నది పరిస్థితుల బట్టి ఉంటుంది. ఎక్కడో కడప జిల్లా నుంచి వచ్చిన మాజీ రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ ఫక్తు రూరల్ బేస్డ్ ఏరియాగా ఉన్న అనకాపల్లి నుంచి లాస్ట్ మినిట్ లో టికెట్ సాధించి బీజేపీ నుంచి గెలవడం అన్నది రాజకీయంగా జరిగిన ఒకానొక అద్భుతంగానే చెబుతారు ఎందుకంటే విశాఖ సిటీలో కొన్ని ఏరియాలు తప్పించి పెద్దగా తెలియనిది బీజేపీ కమలం పువ్వు గుర్తు. ఇక సీఎం రమేష్ అంటే ఏకంగా ఆ ప్రాంతానికే చెందిన వారు కాదు, అయినా సరే ఆయన ఢంకా భజాయించి మరీ విజయం సాధించారు అంటే ఆయన రాజకీయ చతురతకు నిదర్శనంగానే అంతా చూస్తున్నారు. సీఎం రమేష్ బీజేపీలోనే కీలకంగా ఉన్నారు. ఆయనకు నేరుగా కేంద్ర బీజేపీ పెద్దలతోనే మంచి అనుబంధం ఉంది. అందుకే ఆయనకు రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ పదవి కూడా దక్కింది. వివిధ పార్లమెంటరీ కమిటీలలో ఆయన సభ్యుడిగా ఉంటున్నారు కేంద్ర మంత్రి అవుతారని కూడా ఒక దశలో ప్రచారం సాగింది, కానీ సామాజిక సమీకరణల వల్లనే అది ఆగింది. అయితే ఈ టెరంలో ఏదో నాటికి ఆయన కేంద్ర మంత్రి అవుతారు అని అంటున్నారు. ఇవన్నీ ఇలా ఉంటే ఆయనకు టీడీపీతో ఉన్న దశాబ్దాల అనుబంధం చంద్రబాబుతో నేరుగా ఉన్న పరిచయాలు జనసేనతో ఉన్న అనుబంధాలు అన్నీ కలసి ఆయన ఉమ్మడి విశాఖ జిల్లాలో అతి ముఖ్య నాయకుడిగా మారిపోయారు అని అంటున్నారు. ఇక సీఎం రమేష్ తన పలుకుబడితో రూరల్ జిల్లాలో వైసీపీ బలం ఎదగకుండా చేస్తున్నారు ఆయన అన్ని పార్టీల నేతలతో ఉన్న పరిచయాలతో ముందుకు సాగుతున్నారు. పార్టీలో ఉన్న వారిని తన వైపుగా తిప్పుకుంటున్నారు. ఎవరినీ చేజారిపోకుండా చూస్తున్నారు. ఆయనకు భవిష్యత్తు ఆలోచనలు కూడా ఉన్నాయని చెబుతున్నారు. మరోసారి అనకాపల్లి నుంచి ఎంపీగా పోటీ చేసి గెలవాలని ఆయన చూస్తున్నారు. ఈ క్రమంలో ఆయన తన బలాన్ని పెంచుకుంటున్నారు. అదే సమయంలో వైసీపీ ఎక్కడా ఎత్తిగిల్లకుండా చేస్తున్నారు. దాంతో వైసీపీలో ఆక్రోశం అయితే గట్టిగానే ఉంది. దాంతో విమర్శలతోనే వైసీపీ దూకుడు చేస్తోంది తప్ప అంతకు మించి ఏమీ చేయలేకపోతోంది అని అంటున్నారు. తాజాగా మాజీ మంత్రి వైసీపీ కీలక నేత గుడివాడ అమర్నాథ్ సీఎం రమేష్ ని ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలే చేశారు. ఎక్కడో రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర కు వచ్చి ఎంపీగా అయ్యారని కానీ ఈ ప్రాంతానికి ఏమి ఉద్ధరించారని ఆయన ప్రశ్నించారు ప్రజాస్వామ్యంలో ఎవరు ఎక్కడ నుంచి అయినా పోటీ చేయవచ్చు అని దాని వల్లనే ఆయన తమ ప్రాంతంలో ఎంపీ కాగలిగారు అని ఆయన సెటైర్లు వేశారు. సొంత రాజకీయాలు చేసుకోవడం తప్పించి ఆయన వల్ల ఉత్తరాంధ్రకు ఒనగూడేది ఏదీ లేదని గుడివాడ హాట్ కామెంట్స్ చేశారు. అంగబలం అర్ధబలం సమృద్ధిగా ఉన్న బిగ్ షాట్ గా సీఎం రమేష్ ఉన్నారు. ఆయన కూటమి మొత్తానికి కో ఆర్డినేటర్ గా వ్యవహరిస్తునారు. ఇదే జోరుతో ఆయన 2029లోనూ ఎలక్షనీరింగ్ చేస్తే వైసీపీకి మళ్ళీ ఇబ్బందులు రాజకీయంగా తప్పవా అన్న చర్చ అయితే ఉంది. వైసీపీ విషయానికి వస్తే 2014 టైం లో కేవలం ఏడాదికే పార్టీ గ్రాఫ్ బాగా పెరిగింది. గెలుపు ఆశలు నాడే ఎంతో కొంత కనిపించాయి. కానీ ఇపుడు ఏణ్ణర్ధం అవుతున్నా విశాఖ రూరల్ జిల్లాలో చాలా అసెంబ్లీ నియోజకవర్గాలలో గ్రాఫ్ పెరగకపోవడం ఆందోళన కలిగిస్తోంది అంటున్నారు. రాజకీయాలు జనాలు రావడమే కాదు ఇంకా చాలా చేయాల్సి ఉందని అంటున్నారు. వైసీపీ ఈ విషయంలో తగిన వ్యూహాలు నేర్పకపోతే ఇబ్బందులే అని అంటున్నారు

## భవిత స్పెషల్ నీడ్స్ సెంటర్ కు ప్యూర్ సాయం




**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 14(వార్తా ప్రభ ప్రతినిధి):** స్థానిక భవిత స్పెషల్ నీడ్స్ సెంటర్ కు దివ్యాంగ పిల్లలకు అవసరమైన 1.5 లక్షల విలువైన సహాయక పరికరాలు, తరగతి గది ఫర్నిచర్ ను ప్యూర్ (పీపుల్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ ఎడ్యుకేషన్) స్పాన్సర్ అందించింది. పిల్లలకు సురక్షితమైన, సమగ్ర అభ్యాస వాతావరణాన్ని సృష్టించడం, లక్ష్యంగా వీల్‌చైర్లు, సెరిబ్రల్ పాల్సీ కుర్చీలు, కమోడ్ వీల్‌చైర్లు మరియు తరగతి గది ఫర్నిచర్ ను అందజేశారు. ఈ సందర్భంగా ప్యూర్ వ్యవస్థాపకురాలు, మరియు సీఈఓ డాక్టర్ శైలా తాళ్లూరి మాట్లాడుతూ, ప్రతి బిడ్డ గౌరవంగా మరియు అవకాశంతో నేర్చుకోగలిగేలా భౌతిక, సామాజిక మరియు ఆర్థిక విద్యకు ఉన్న అడ్డంకులను తొలగించడంలో ప్యూర్ పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ వనజ,మండల విద్యా అధికారిణి చెరుకూరి పుష్పలత, మరియు ఎన్టీఆర్ జిల్లా, ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ నారాయణ,సత్యవతి ఉపాధ్యాయులు చంద్రావతి,ఉషారాణి, సీఎంఆర్టీ నాగేశ్వరావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తల్లి మనోభావాలు



దాతృత్వము ఉండాలి
లోభత్వము పోవాలి
దైనందిన జీవితాన
దైవత్వము విరియాలి
క్రూరత్వము వీడాలి
కారుణ్యము చిండాలి
మానవ జీవితంలో
నిజాయితీ వెలగాలి
కఠినత్వము తొలగాలి
కరుణ హృదయం కావాలి
విలువైన బ్రతుకులోన
వెన్నెలే కురియాలి
బద్ధకం నశించాలి
చురుకుదనము రావాలి
ఉత్తమ జీవితంలో
ఉన్నతంగా ఎదగాలి

–గద్వాల సోమన్న,
**ఎమ్మిగనూరు**
,సెల్:9966414580.

# అవగాహనతోనే సైబర్ రక్షణ





**విజయవాడ పశ్చిమ, అక్టోబరు 14:(వార్తా ప్రభ ప్రతినిధి)** అధునాతన సాంకేతిక విజ్ఞానం పట్ల అవగాహన పెంచుకుని, సరైన జాగ్రత్తలు పాటించడం ద్వారా సైబర్ మోసాల బారిన పడకుండా రక్షణ పొందవచ్చని టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సిహెచ్. కొండలరావు అన్నారు. పోలీస్ శాఖ సహకారంతో కెబిఎన్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యాన మంగళవారం సైబర్ క్రైం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొండలరావు మాట్లాడుతూ సోషల్ మీడియా, గేమ్స్, ఆన్‌లైన్ క్లాసులు, యాప్స్ వంటి వాటిని విద్యార్థులు తరచుగా ఉపయోగించడం వల్ల సైబర్ మోసాల బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉందన్నారు. విద్యార్థులు తరచుగా పొందే ఫిషింగ్ మెసేజ్‌లు లేదా ఇమెయిల్స్ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. "మీ అకౌంట్ బ్లాక్ అయింది", "మీరు లక్కీ డ్రాలో గెలిచారు" వంటి సందేశాలు తరచుగా మోసగాళ్లు పంపిస్తారని, అలాంటి లింక్‌లపై క్లిక్ చేయకూడదని సూచించారు. నమ్మదగిన వెబ్‌సైట్ల ద్వారా మాత్రమే లాగిన్ చేయాలని, https%://□□ తో ప్రారంభమయ్యే వెబ్‌సైట్లు సురక్షితమైనవన్నారు. ఏదైనా అనుమానాస్పద ఘటన లేదా సైబర్ నేరం జరిగితే వెంటనే తల్లిదండ్రులకు, కళాశాల అధికారులకు చెప్పి www.cyber-crime.gov.in వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు మాట్లాడుతూ పబ్లిక్ వైఫై ద్వారా యుపిఐ చెల్లింపులు చేయకూడదన్నారు. "సైబర్ సెక్యూరిటీ అనేది కేవలం టెక్నాలజీ కాదు, అది మన బాధ్యత" అనే భావన ప్రతి విద్యార్థి పెంచుకోవాలన్నారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎన్. సాంబశివరావు, పి.గౌతమీదేవి, డి.పవన్ కుమార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# డ్రోన్ ద్వారా ఔట్ ఫాల్ డ్రైన్ పరిశీలన

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం తన పర్యాటన లో భాగంగా అజిత్ సింగ్ నగర్ రైల్వే ట్రాక్ రోడ్, జె ఎన్ ఎన్ యు ఆర్ ఎం ఇళ్ళు, ఎక్స్‌ఎల్ ప్లాంట్, వాంబే కాలనీ, డిస్నీ ల్యాండ్ రోడ్, ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ, ఔట్ ఫాల్ డ్రైన్ లు పరిశీలించారు. అజిత్ సింగ్ నగర్ రైల్వే ట్రాక్ రోడ్డు వద్ద ఉన్న ఔట్ ఫాల్ డ్రైన్ ను స్వయంగా తానే డ్రోన్ ద్వారా డ్రైన్ లో ప్రవాహాన్ని, అందులో ఉండే వ్యర్ధాలను గమనించి, డ్రైన్ ప్రవాహంలో ఎటువంటి అడ్డంకులు ఉండరాదని, అందుకు తగిన చర్యలు అధికారులు తీసుకోవాలని ఆదేశించారు. జే ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ ఇళ్ల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ పరిశీలించి, అక్కడున్న చెట్ల వ్యర్థాలను, పెరిగిపోయిన తీగలను తొలగించి, పరిశుభ్రంగా ఉంచి ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి అజిత్ సింగ్ నగర్ లోని అన్న క్యాంటీన్ ను పరిశీలించారు అక్కడున్న ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు సమయానికి అన్న క్యాంటీన్ తెరుస్తున్నారా లేదా, ఆహారంలోని నాణ్యత, త్రాగునీటి సౌకర్యాలు తదితర అంశాల పై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ పర్యటనలో ఇన్చార్జ్ పర్యవేక్షణ ఇంజనీర్ (వర్క్స్ ) శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

### కూటమి ప్రభుత్వంలో జరిగే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక ..........

# కూటమిని వైసీపీ నాయకులు అప్రతిష్ట పాలు చేస్తున్నారు

### ధ్వజమెత్తిన తెదేపా బి సి నాయకులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్ చిట్టినగర్ లో ఉన్న వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకులపై ధ్వజమెత్తారు. వైసిపి లో ఉన్న నాయకులకు నర నరాలలో ఇముడిపోయిన విద్య డైవర్షన్ పాలిటిక్స్ అన్నారు. కూటమి ప్రభుత్వంలో జరిగే అభివృద్ధి సంక్షేమంలో భాగంగా ఇటీవల కాలంలో మెగా డీఎస్సీ ద్వారా 15,500 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇటీవల ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం పదిహేను వేల రూపాయలు ఇవ్వడంతోపాటు బహుళ జాతి కంపెనీలు పదుల సంఖ్యలో మన రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడానికి మక్కువ చూపడం తోపాటు దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయడం జరుగుతున్న ఈ సమయంలో ప్రజల దృష్టిని మరల్చడానికి ఈ నకిలీ మద్యం డ్రామా తెరమీద కు తెచ్చారన్నారు. నిన్న ఈ నకిలీ మద్యం విషయములో విచారణలో ఉన్న ఆదేపల్లి జనార్దన్ రావు అప్రూవల్ గా మారుతూ వైసీపీ మాజీ మంత్రి జోగి రమేష్ కి ఈ కేసులో ఉన్న పాత్ర ఏమిటో తన మాటల ద్వారా వీడియో వచ్చిన కొన్ని గంటల వ్యవధిలోనే జోగి రమేష్ తన నివాసంలో మీడియా సమావేశం పెట్టి పద్నలుగు నిమిషాలు పాటు మాట్లాడిందే మాట్లాడే విధానాన్ని చూస్తే ఆయన పాత్ర ఉందని అందరికీ ఇట్టే అర్థమవుతుంది అన్నారు .ఇదే వరుసలో మాట్లాడుతూ ఈ కేసులో తనకున్న వ్యక్తిగత విషయాన్ని అణగారిన వర్గాలు, బలహీన వర్గాలు,వంగవీటి మోహన రంగా అభిమానులు సాక్షిగా అనడంలో ఇటు బీసీ వర్గాలు రంగా అభిమానుల్ని ఇంతలోనే మరో రెచ్చ కొట్టే మరో డైవర్షన్ పాలిటిక్స్ కి తెర తీస్తున్నారన్న విషయం ప్రజలందరికీ ఇట్టే అర్థమవుతుంది అన్నారు.

# పహల్గామ్ తరహా మరో దాడికి పాక్ కుట్ర?



జాతీయ భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఇండియన్ ఆర్మీ తక్షణ చర్యలకు సిద్ధంగా ఉందని పశ్చిమ కమాండ్ అధిపతి లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్ కటియార్ స్పష్టం చేశారు. పహల్గామ్‌లోని ఘోర ఉగ్రదాడికి సమానం అయిన మరో దాడికి పాకిస్థాన్ వల్ల అవకాశముందని ఆయన హెచ్చరించారు. ఇలాంటి దూశ్చర్యానికి ఎదురుగా స్థిరమైన, మరింత శక్తివంతమైన ప్రతీకారం అందిస్తామని, అవసరమైతే 'ఆపరేషన్ సిందూర్ 2.0'ను అమలు చేసే విషయంలో భారత్ సిద్ధంగా ఉందని తెలిపారు. లెఫ్టినెంట్ జనరల్ కటియార్ మాట్లాడుతూ.. పాకిస్థాన్ సంబంధిత కదలికలన్నింటిపై భారత సైన్యం నిఘా వేస్తున్నదని.. వీలైనంత వరకు శత్రువు ఉగ్రకార్యకలాపాలను నిరోధిస్తామని చెప్పారు. అయితే పాకిస్థాన్ స్వార్థ ప్రయోజనాల కోసం ఘర్షణలను కొనసాగించాలని కోరుకుంటున్నప్పుడే.. మరో సారికి దూశ్చర్య చేస్తే భారత సైన్యం మరింత గట్టి సమాధానం ఇవ్వాల్సివచ్చే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. లెఫ్టినెంట్ జనరల్ కటియార్ గుర్తు చేస్తూ.. పహల్గామ్ దాడి తర్వాత ప్రారంభించిన భారీ కౌంటర్–టెర్రర్ చర్యైన 'ఆపరేషన్ సిందూర్' పూర్తికాలేదని ఆయన పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ ప్రధానంగా నియంత్రణ రేఖ వెంబడి చొరబడే ఉగ్రవాది బృందాలపై దాడులు చేయడం, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేయడం మొదలైన వాటిని లక్ష్యంగా పెట్టుకుంది. పాకిస్తాన్‌కి తగిన సమాధానం వచ్చింది అయినప్పటికీ, శత్రువు మార్గం మార్చకపోవడం వల్ల అవసరమైతే చర్యలు కొనసాగతామని తెలిపారు. ఈ నెల ప్రారంభంలోనే భారత వాయుసేనాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏ.పి. సింగ్ ఒక కీలక ప్రకటన ద్వారా ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత చర్యలలో కనీసం 11 పాకిస్థానీ సైనిక విమానాలు ధ్వంసమయ్యాయని, అలాగే పాకిస్థాన్ సైనిక మౌలిక సదుపాయాలకు భారీ నాశనం కలిగిందని వెల్లడించారు. తాము ఎదుర్కొంటున్న నష్టాలపై ఇస్లామాబాదు చేస్తున్న వాదనలు 'కల్పిత కథలు' మాత్రమేనని ఆయన చెప్పినట్లు చర్యల యొక్క పరిమాణాన్ని భారత అధికారులు ప్రకటించారు. ప్రకటనలో హ్యాంగర్లు, రాడార్ వ్యవస్థలు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్స్, రన్‌వేలు వంటి ప్రత్యేక సదుపాయాలను భారత్ ధ్వంసం చేసిందన్నారు. లెఫ్టినెంట్ జనరల్ కటియార్ స్పష్టీకరించినట్టుగా, భారత సైన్యం పూర్తిచేయదగ్గంత స్థాయిలో సన్నద్ధతతో ఉంది. పాకిస్థాన్‌పై గట్టి ప్రతిస్పందన అవసరమైతే దానిని అవసరం మేరకు అమలు చెయ్యాలని ఆయన అంటున్నారు. పశ్చిమ సరిహద్దులపై ఉన్న శాంతి, హింస నివారణం కోసం కొనసాగుతున్న నిఘాకృషి, సంబంధిత నిఘా కార్యాచరణలని భారత కమాండ్ అధికారులు మరింత బలోపేతం చేయనున్నారు. పహల్గామ్ దాడి వంటి ఘోర సంఘటనలు దేశీయ భావోద్వేగాలకు తోడ్పడతాయి. అదే సమయంలో రక్షణ వ్యవస్థల చురుకుదనం, ప్రతిస్పందన సామర్థ్యం మీద కూడా ప్రశ్నలుంటాయి. అయితే అధికారి వ్యాఖ్యలు, ఆపరేషన్ సిందూర్ వంటి కార్యాచరణలు శాంతి స్థితిని బలోపేతం చేయడానికి కాకుండా ప్రతికూల ఫలితాలకూ దారితీసే ప్రమాదం ఉన్నప్పటికీ.. సరిహద్దుల దగ్గర జరిగిన లేదా జరగబోయే పరిస్థితులపై ప్రభుత్వ నిశ్చిత నిర్ణయమే తాత్కాలికంగా కీలకంగా ఉంటాయి. లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్ కటియార్ ఇచ్చిన తాజా హెచ్చరికలు దేశీయ ప్రజలకు ం సైన్యం ప్రతిస్పందించడానికి సిద్ధంగా ఉందని, ప్రభుత్వాలు కూడా సజాగ్రతతో నిర్ణయాలు తీసుకుంటున్నాయని ఒక సంకేతాన్ని పంపుతున్నాయి. అదే సమయంలో ప్రాంతీయ విజృంభణలకు అంతర్జాతీయ సానుకూల చర్యల అవసరమని ఈ సందర్భంలో మరింత స్పష్టంగా కనిపిస్తుంది. భద్రతా అంశాలపై అధికారుల వ్యాఖ్యలు ప్రజలలో ఆందోళన కలగజేసినప్పటికీ, ప్రధాని కేంద్రం, రాష్ట్ర అధికారులతో కలిసి సరిహద్దు పరిస్థితులు, సైన్య స్పందనలు, డిప్లొమాటిక్ చానల్స్ ద్వారా ఒత్తిడి తగ్గింపుపై చెప్పుకున్న చర్యలపై కూడా దారి చూపాల్సి ఉంటుంది. ప్రజల శాంతి, భద్రత ప్రాధాన్యం ం మరింత సమన్వయం, పారదర్శకతతోనే సాధ్యమవుతుంది.

## విద్యార్థులు పెట్టుబడి సాధనాలపై అవగాహన పెంచుకోవాలి




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యార్థులు పెట్టుబడి సాధనాలపై అవగాహన పెంచుకోవాలని కార్పొరేట్ ట్రైనర్ విజయకుమార్ అన్నారు. పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ మేనేజమెంట్ స్టడీస్ ఆధ్వర్యంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సెసక్యూరిటీస్ మార్కెట్స్ ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లిటరసీ పేరుతో అవగాహనా సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హాజరైన విజయకుమార్ మాట్లాడుతూ పెట్టుబడి ప్రాముఖ్యతను వివరించారు. వ్యక్తిగత ఆర్థిక నిర్ణయాల సామర్థ్యంపై అవగాహన పరిచారు. విద్యార్థులు స్టాక్ మార్కెట్ వంటి ఇతర పెట్టుబడి సాధానాలపై పట్టు సాధించాలని సూచించారు. కళాశాల కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్ మాట్లాడుతూ విద్యార్థులకు పెట్టుబడి రంగానికి సంబంధించి అవగాహన కల్పించేందుకు ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శరవణకుమార్, అధ్యాపకులు ఎస్ వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో బాలికలపై జరుగుతున్న అరచాలను బాలికలు ప్రతిఘటించాలి



### జెడ్పీ హైస్కూలు ఉపాధ్యాయురాలు ప్రకాశ కుమారి పిలుపు

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సమాజంలో బాలికలపై జరుగుతున్న అరాచకాలను బాలికలే ప్రతిఘటించేలా మనోధైర్యంతో బాలికలు తయారవాలని జక్కంపూడి కాలనీ జడ్పీ హైస్కూలు ఉపాధ్యాయురాలు ప్రకాశ కుమారి పిలుపునిచ్చారు. విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి జడ్పీ హై స్కూల్ లో మంగళవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు...ఈ సందర్భంగా పాఠశాల లోని బాలికలు కు పౌష్టికాహారం పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయురాలు ఎ ఎల్ ఎం ప్రకాశ్ కుమారి తక్కువ ఖర్చు తో ఎక్కువ పోషకాలు లభించే ఆహార పదార్థాలు తయారీ వివరించారు...సమాజంలో ఎదురు అవుతున్న సమస్యలను బాలికలు ఎలా ఎదుర్కోవాలో సూచించారు..కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ పై అవగాహన కార్యక్రమం



**చేజర్ల అక్టోబర్ 14 (వార్తాప్రభ)** మండలంలోని రైతు సేవా కేంద్రం నందు రబీ పంటలకు యూరియా పంపిణీ పై రైతులకు అధికారులకు రైత సేవా కేంద్రం సిబ్బందికి మరియు డీలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు కే.శివ నాయక్ మాట్లాడుతూ వరి పంటలకు రైతులు ప్రభుత్వం సిఫారసు చేసిన మోతాదులోనే యూరియా వాడుకోవాలని అధికంగా వాడటం వలన కలిగే నష్టాల గురించి వివరించారు. ఉన్నందువలన ఎకరాకి మూడు బస్తాలు మాత్రమే వాడాలి అని తెలిపారు. వ్యవసాయ అధికారి హిమబిందు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో తగినంత యూరియా అందుబాటులో ఉంటుందని మరియు రైతు సేవా కేంద్రము మరియు ప్రైవేటు డీలర్ల వద్ద మన మండలంకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంటుందని తెలిపారు. రైతులు ఎవరు కూడా అపోహాలు నమ్మి కంగారు పడకుండా వ్యవసాయ సిబ్బంది నుండి యూరియా కార్డ్స్ తీసుకొని వరి పంట సాగు చేస్తే విస్తీర్ణంకు ఎకరాకి మూడు బస్తాలు విడతల వారీగా పంపిణీ ఉంటుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ సిబ్బంది ఏఈఓ వివిఎ వి హెచ్ ఏలు ఎరువులు డీలర్స్ పాల్గొన్నారు.

## కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చాంద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత పుస్తకాలు పంపిణీ

**కోరుట్ల,అక్టోబర్ 14 (వార్తాప్రభ)** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సుల్తాన్ చాంద్ ట్రస్ట్, న్యూ ఢిల్లీ ఆధ్వర్యంలో3,87,494 రూపాయల విలువ గల 954 పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నడి కట్ల సందీప్ మాట్లాడుతూ ఈ విలువైన పుస్తకాలను కళాశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జీవితంలో మంచి స్థానం పొందాలని ఆకాంక్షించారు. కామర్స్, బిజినెస్ మేనేజ్ మెంట్, కెమిస్ట్రీ, హిందీ, జియాలజీ, జియోగ్రఫీ, ఎన్విరాన్మెంటల్ వంటి ప్రధానాంశాలకు సంబంధించిన 954 పైగా పుస్తకాలు సుల్తాన్ చంద్ ట్రస్ట్, న్యూ ఢిల్లీ అందజేయడం అభినందనీయం అన్నారు. ఈ పుస్తకాలు ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న ఆర్థికంగా బలహీనమైన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అందించారన్నారు. ఈ సందర్భంగా సుల్తాన్ చాంద్ ట్రస్ట్, న్యూ ఢిల్లీ చైర్మన్ జీడీ చౌదరి,ట్రస్టీ సభ్యుడు పీఎన్ శ్రీకాంత్ లకు కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం విద్యార్థుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# లే అవుట్ లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాము

## పెడనలో పర్యటించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





**పెడన అక్టోబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పెడన మున్సిపాలిటీలో ప్రభుత్వ మంజూరు చేసిన లేఔట్లలో గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్ పెడన మున్సిపాలిటీ పరిధిలోని పైడమ్మ లేఅవుటు, 4 వార్డు, 5 వ వార్డు పల్లోటి లేఔట్ లను సందర్శించి నిర్మించిన గృహాలతో పాటు, నిర్మాణంలో ఉన్న గృహాలను కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.వారికి ప్రభుత్వం నుండి ఇళ్ల నిర్మాణం బిల్లుల పైకం చెల్లింపులు జరిగాయా లేదా విచారించారు. తొలుత జిల్లా కలెక్టర్ పైడమ్మ లేఅవుట్ లో ఇళ్ల నిర్మాణం పనులను, నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించారు. ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ సంస్థ ఏఈ మాధవి జిల్లా కలెక్టర్కు వివరిస్తూ లేఅవుట్లో 888 ఇల్ల ప్లాట్లు ఉండగా 614 ఇల్లు పూర్తయ్యాయని, 274 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయన్నారు. గృహాల లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో అద్దెలు అప్పుల బాధ భరించలేక కొత్త లేఔట్ లోకి వచ్చామన్నారు. లేఔట్ లో సరైన రహదారి గాని, మురికి కాలువలు గాని లేవని, వాడకం నీరు, తాగునీరు సౌకర్యం లేదని దోమలతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, చర్మవ్యాధులు వస్తున్నాయని ఆవేదనతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు.కొందరు ఇల్లు కట్టుకున్న సరైన వసతులు లేకపోవడంతో లేఔట్ లోకి రాలేకపోతున్నారన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ తాగునీటి కోసం వెంటనే కులాయిలను ఏర్పాటు చేయాలని, మిగిలిన వసతులు కూడా కల్పించాలని అధికారులను ఆదేశించారు. పెడన మున్సిపాలిటీలోని నాలుగో వార్డులో ఏ నాగేశ్వరరావు తో జిల్లా కలెక్టర్ ముఖాముఖి మాట్లాదగా అతను గతంలో తాను పెంకుటింటిలో ఉండేవాడినని తన సొంత స్థలంలో ప్రభుత్వ అనుమతితో ఇల్లు కట్టుకున్నానని తనకు ఇంకా ప్రభుత్వం నుండి ఇంటి బిల్లు మంజూరు కాలేదని చెప్పడంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి స్థానిక అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని పిఎఫ్ ఎంఎస్ లో పెండింగ్లో ఉన్న అతని బిల్లును చెల్లించే ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు.అనంతరం ఐదవ వార్డులో ఎండి అబ్దుల్ కరీం బాజీ మున్నీసా వారి సొంత స్థలంలో కట్టుకున్న ఇంటిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వారితో ముఖాముఖి మాట్లాడారు ప్రభుత్వము నుండి బిల్లు పైకం అందిందని, ఇల్లు కట్టుకోవడానికి సహకరించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.తదనంతరం జిల్లా కలెక్టర్ మున్సిపాలిటీలోని పల్లోటి లేఔట్ ను సందర్శించి అక్కడి గృహాలను పరిశీలించారు.గృహ నిర్మాణ సంస్థ ఏఈ మాధవి జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ లేఔట్ లో 660 గృహాలు మంజూరు కాగా 395 గృహాలు పూర్తయ్యాయని 265 గృహాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయన్నారు.అక్కడే లబ్ధిదారులతోజిల్లా కలెక్టర్ ముఖాముఖి మాట్లాడారు. వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో పెడన టౌన్ లో అద్దె ఇంట్లో ఉండేవారమని, లే ఓటు వచ్చేందుకు సరైన వీధిదీపాలు లేవని, తాళాలు పగలగొట్టి ఇంట్లో దొంగతనాలు జరుగుతున్నాయని దారిలో వస్తుంటే చీకటిగా ఉండటంతో మెడలో చైన్లు లాకెలుతూ దోపిడీ జరుగుతోందని, వర్షం నీరు నిలిచి, రహదారులు సరిగా లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదనతో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాగిత లక్ష్మి అనే మహిళ తనకు గతంలో ఇల్లు మంజూరైనప్పుడు వీలు కుదరక ఇల్లు కట్టుకోలేదని ఇప్పుడు కట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నానని తనకు అనుమతి మంజూరు చేయాలని కోరగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణం ఈ ఏడాది మార్చితో ముగిసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి వచ్చే సంవత్సరం మార్చి వరకు గడువు తీసుకుందన్నారు. లబ్ధిదారులందరూ వారి ఇళ్లను తప్పనిసరిగా సత్వరమే వచ్చే మార్చిలోగా పూర్తి చేసుకోవాలన్నారు. లేనిపక్షంలో వారికి ఎలాంటి ప్రయోజనాలు రావనీ స్పష్టం చేశారుఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి పోతురాజు పెడన మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి తహసిల్దారు అనిల్ కుమార్ గృహ నిర్మాణ సంస్థ ఈ ఈ బుచ్చి బాబు, ఏఈ మాధవి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# హంద్రీనీవాతో రాయలసీమకు జలసిరి.

**● హంద్రీనీవా పరిధిలో 517 ట్యాంకులకు, 299 కృష్ణాజలాలతో నింపాము. ● వైకాపా 5 ఏళ్లలో చేయలేనిది సంవత్సరంలోనే చేసి చూపించాం. ● సకాలంలో హంద్రీనీవా పనులు పూర్తి చేసిన అధికారులకు అభినందనలు. ● జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.**



**కర్నూలు, అక్టోబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**హంద్రీనీవా ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోని మొత్తం 517 చెరువులకు గాను 299 చెరువులని కృష్ణాజలాలతో నింపామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. హంద్రీ నీవా నీరుతో చెరువులు నింపే కార్యక్రమానికి సంబంధించి కర్నూలు ఇరిగేషన్ సిఈ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారాయన. హంద్రీనీవా ప్రధాన కాలువ పనులు సకాలంలో పూర్తి చేసిన అధికారులను అందరినీ మంత్రి నిమ్మల రామానాయుడు అభినందించారు. చివరన ఉన్న కుప్పం వరకు కృష్ణాజలాలు తరలి వెళ్ళడంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. రాయలసీమకు గుండెకాయ అయిన హంద్రీనీవా ప్రాజెక్ట్ ని గత ఐదేళ్ల పాలనలో వైకాపా ప్రభుత్వం ఆటకెక్కించింది అన్నారు. ఆ ప్రభుత్వం ఐదేళ్లలో చేయనిది, కూటమి ప్రభుత్వం సంవత్సరంలో చేసి చూపించిందని రామానాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లన్ని 961 టిఎంసిల సామర్థ్యం ఉంటే 844 టీఎంసీలతో వాటిని నింపగలిగామన్నారు. అంటే 87.86% నీటిని నిల్వ చేయగలిగామని వివరించారు. అలాగే రాయలసీమలోని మొత్తం 38 నియోజకవర్గాల పరిధిలో హంద్రీనీవా ప్రాజెక్టు కాలువలు విస్తరించి ఉన్నాయి అన్నారు. ఈ కాలువలకు అనుబంధంగా 517 చెరువులు ఉన్నాయి. వీటిలో 174 చెరువులు పూర్తిగా, 125 చెరువులు పాక్షికంగా అంటే మొత్తం 299 చెరువులు నింపగలిగామన్నారు. మిగిలినవి ప్రాధాన్య క్రమంలో ఫిబ్రవరి మాసానికల్లా నింపుతామన్నారు. ఈ కారణంగా ప్రస్తుతం రాయలసీమ చెరువుల్లో జలసిరి తాండవిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వంలో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలన్న ఆయన ఆశయం మేరకు రేయింబవళ్లు కష్టపడి పని చేస్తున్నామన్నారు. ప్రతిష్టాత్మకమైన హంద్రీనీవాకు రూ 3,850 కోట్ల రూపాయలు వెచ్చించడమే గాక 738 కిలో మీటర్లు కృష్ణమ్మ జలాలను కుప్పం వరకు తీసుకెళ్లడం ఒక చరిత్రగా మంత్రి అభివర్ణించారు. ప్రతి నియోజకవర్గంలో ఉన్న చెరువులను నింపే బాధ్యతను, పర్యవేక్షణను ఇరిగేషన్ అధికారులతో పాటు, రెవెన్యూ అధికారులకు కూడా అప్పగించినట్లు రామానాయుడు పేర్కొన్నారు. ఇందులో భాగంగా అక్కడున్న కలెక్టర్లు, తహసిల్దార్లు, వీఆర్వోలు వరకు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములు అవుతారని ఆయన స్పష్టం చేశారు. ఈ ఆనంద సమయంలో రాయలసీమ ప్రజలు గత ప్రభుత్వ పనితీరుకు, కూటమి ప్రభుత్వ పనితీరుకు మధ్య వ్యత్యాసాన్ని గమనించాలన్నారు. గత వైకాపా ప్రభుత్వ పాలనలో సినిమా సెట్టింగులు, అద్దె ట్యాంకర్లు, అద్దె గేట్లు, బెంగళూరు నుంచి పూలు తెప్పించి నీటి వనరుల ప్రారంభోత్సవాలు నిర్వహించిన సంగతి, జగన్ హెలికాప్టర్ ఎక్కే సమయానికి ఆ నీరు ఆవిరి అయిపోయిన సంగతి అందరికీ గుర్తుండే ఉంటుందని మంత్రి నిమ్మల ఎద్దేవా చేశారు. రాయలసీమ ముద్దుబిడ్డనని చెప్పుకునే జగన్ రాయలసీమ ప్రాజెక్టులకు తీరని ద్రోహం చేశాడని రామానాయుడు విమర్శించారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పింది చేస్తున్నారు. చేసిందే చెబుతున్నారు. వాస్తవాలన్నీ ప్రజలు కళ్ళారా చూసే విధంగా ఈ ప్రభుత్వ పనితీరు పారదర్శకంగా ఉన్న సంగతి గమనించాలని రామానాయుడు విజ్ఞప్తి చేశారు. హంద్రీనీవా ప్రాజెక్టు రెండోదశగా మడకశిర బ్రాంచ్ కాలువ పనులు అన్నీ పూర్తి చేసి హిందూపురం, మడకశిర, పెనుగొండ నియోజవర్గాలకు నీరుస్తామన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు సంబంధించి 400 కిలోమీటర్ల నుంచి 554 కిలోమీటర్ల వరకు అంటే అడివిపల్లి రిజర్వాయర్ నుంచి నీవా, అక్కడ నుంచి తిరుపతి కళ్యాణి డ్యామ్ వరకు అతి త్వరలో నీరు తీసుకెళ్లాలనేది ముఖ్య మంత్రి ఆశయంగా రామానాయుడు స్పష్టం చేశారు. తద్వారా రాయలసీమను రతనాల సీమ చేయాలని కూటమిలోని తెలుగుదేశం, జనసేన, భాజపా పార్టీ లు కృత నిశ్చయంతో ఉన్నట్లు మంత్రి మరోసారి చెప్పారు.ఈసమీక్ష సమావేశంలో ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి, ప్రాజెక్టు సిఈలు కబీర్ భాషా నాగరాజు, ఎస్ఈలు, ఈఈలు, మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగానికి సంభాషణా నైపుణ్యం - భావవ్యక్తీకరణ అవసరం



**మచిలీపట్నం అక్టోబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యార్హత ఉద్యోగం లో ప్రవేశానికి మాత్రమే ఉపయోగపడుతుందని, సంభాషణా నైపుణ్యం - భావవ్యక్తీకరణ లో రాణించడం ద్వారానే భవిష్యత్ ఉంటుందనీ కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ పేర్కొన్నారు. కృష్ణా యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలలో "సంభా షణా నైపుణ్యాలు %-% విజయానికి ద్వారం" అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. యూనివర్సిటీ లో త్వరలో ప్రాంగణ ఎంపికలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులను ప్రాంగణ ఎంపికలకు సన్నద్ధం చేయుటకు త్వరలో పెద్ద ఎత్తున ఆయా రంగాలలో విశిష్ట వ్యక్తులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి, ప్రధాన వక్తగా విశ్రాంత ఐఎఎస్ అధికారిడా. జి. కొండలరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, నేటి పోటీ యుగంలో సంభాషణా నైపుణ్యాలు వ్యక్తిగత, వృత్తి జీవితంలో విజయానికి అత్యంత కీలకమని తెలిపారు. మాటల ద్వారా మన ఆలోచనలను స్పష్టంగా వ్యక్తపరచగలిగే సామర్థ్యం ప్రతి విద్యార్థికి అవసరమని అన్నారు. సమర్థవంతమైన కమ్యూనికేషన్ విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు, ఉద్యోగ అవకాశాలను కూడా విస్తరించగలదని వివరించారు. విద్యార్థులకు ఫార్మసీ రంగంలో గల విస్తృత అవకాశాల గురించి తెలుపుతూ, ఆరోగ్య రంగంలో ఫార్మసిస్ట్ పాత్రను వివరించారు. ఐయోడిన్ దిసార్డర్ డెఫిషన్సీ గురించి, మలేరియా వ్యాధుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాంబాబు, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆశించి భంగపడి

**● స్పష్టత లేని సీఈ హామీలు ● లారీ ఓనర్స్ డ్రైవర్స్ సొసైటీ మిగిలిన నిరాశ**
**● స్థానికులకు సమాధానం చెప్పలేక సమావేశం మధ్యలో వెళ్లిపోయిన చీఫ్ ఇంజనీర్**



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 14(వార్తా ప్రభ ప్రతినిధి):** డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ కాలుష్యానికి వ్యతిరేకంగా పోరాటం ఒకవైపు,బూడిద రవాణా టెండర్ ప్రక్రియ రద్దుచేసి స్థానిక లారీ ఓనర్స్ డ్రైవర్స్ కు ఉచిత బూడిద లోడింగ్ ఇవ్వాలని ఉద్యమం మరోవైపు ఉపందుకున్నాయి. ఇటీవల జరిగిన భారీ ర్యాలీ అనంతరం చీఫ్ ఇంజనీర్ యాజమాన్యంతో మాట్లాడి డిమాండ్ లకు పరిష్కారం చెప్తాని హామీ ఇచ్చి వెళ్లారు. స్పష్టమైన హామీ వచ్చి తమ సమస్యలు తీరుతాయని ఆశించిన కాలుష్య బాధిత గ్రామాలకు, బూడిద టెండర్ రవాణా కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న లారీ ఓనర్స్ డ్రైవర్స్ కు ఆశించి ఆశించి చివరికి భంగ పాటే ఎదురైంది. మంగళవారం సాయంత్రం దీక్ష శిబిరం వద్దకు చేరుకున్న చీఫ్ ఇంజనీర్ శివరామాంజనేయులు డిమాండ్ లకు ఎలాంటి స్పష్టమైన హామీ చూపించలేకపోయారు. ఎప్పటిలాగే తూతూ మంత్రంగా చేస్తాం చూస్తామని చెప్పారు. బూడిద రవాణా గురించి స్థానిక లారీ ఓనర్స్ డ్రైవర్స్ కు స్పష్టమైన హామీ ఇవ్వాలని త్వరగా కేవలం న్యాయం చేస్తామని మాత్రమే యాజమాన్యం అని చెప్పిందని తెలిపారు. దీంతో ఆగ్రహించిన స్థానికులు మరియు లారీ ఓనర్స్ డ్రైవర్స్ సొసైటీ సభ్యులు తాము సూచించిన ఐదు డిమాండ్లపై స్పష్టమైన హామీ ఇవ్వాలని సీఈ అడగ ఇంతకుమించి తన చేతిలో ఏమీలేదని చెప్పి అక్కడ నుంచి వెళ్లిపోయారు. దీంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 40 రోజులుగా పోరాటం చేస్తున్న కనీసం స్పందించక ఎన్టిపిఎస్ యాజమాన్యం మొండివైఖరి చూపిస్తుందని, బూడిద రవాణా నమ్ముకున్న తాను,తమ కుటుంబ సభ్యులకు ఆత్మహత్య శరణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అక్కల రామ్మోహన్రావు, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, లారీ ఓనర్స్ డ్రైవర్స్ సొసైటీ అధ్యక్షుడు కోయ వెంకట్రావు, చెరుకుమల్లి సురేష్, శ్రీకాంత్, సైదులు, గోపాలరావు, ఫణి తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ ధాన్యం సేకరణకు పకడ్బందీ ఏర్పాట్లు

**● పటిష్ట సమన్వయంతో కొనుగోలుకు సిద్ధంకండి ● రైతు క్షేమం, సంక్షేమం లక్ష్యంగా కార్యాచరణ ఉండాలి ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ, అక్టోబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఖరీఫ్ ధాన్యం సేకరణకు పగడ్బందీ ప్రణాళికలు రూపొందించి, అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ 2025 - 26 ధాన్యం సేకరణకు సంబంధించి పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో గాంధీనగర్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్లో మంగళవారం జిల్లాస్థాయి అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తదితరులతో కలిసి పాల్గొన్నారు.పౌరసరఫరాలు, వ్యవసాయం, సహకార ఇతర శాఖల అధికారులు, కస్టోడియన్ అధికారులు తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ.. జిల్లా మొత్తంలో 3,59,733 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తిని అంచనా వేయగా ప్రాథమికంగా సుమారు 3,03,154 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 159 రైతు సేవా కేంద్రాలు ద్వారా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాల్సిందిగా, కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు వాట్సాప్ ద్వారా ధాన్యం కొనుగోలు షెడ్యూల్ను తెలియజేయడం ద్వారా అవగాహన కల్పించాల్సిందిగా సూచించారు. అలాగే గన్నీలు, కార్మికులు, వాహనాలు అవసరానికి అనుగుణంగా అందుబాటులో ఉంచాలని, టార్పాలినులు కూడా అవసరమైన చోట్ల అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రైతులకు కనీస మద్దతు ధర లభించే విధంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా ఏ రైతూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఇబ్బంది పడకుండా చూడాలని.. క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించాలని ఆదేశించారు. తేమ శాతాన్ని కొలిచే యంత్రాలు సరిగా ఉన్నాయో లేదో చూసుకోవాలని సూచించారు.సమావేశంలో పౌరసరఫరాల డీఎం టి.వెంకట సతీష్, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, తిరువూరు ఆర్డీవో కె.మాధురి, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన సదస్సు నిర్వహించిన వైద్యులు.



**మచిలీపట్నం అక్టోబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం పింగళి వెంకయ్య వైద్య కళాశాల ప్రిన్సిపల్ టి టి కె రెడ్డి సర్వజన ఆసుపత్రి సూపర్డెంట్ ఆశాలత ఆధ్వర్యంలో నర్సింగ్ విద్యార్థులకు సిపిఆర్ (కార్డియోపల్మోనరీ రిససిటేషన్) పై అవగాహన సదస్సును నిర్వహించారు. గుండెపోటు సమయంలో సిపిఆర్ గోల్డెన్ అవర్ అని దానిపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో ఒక్కరోజు నర్సింగ్ విద్యార్థులకు సిపిఆర్ ట్రైనింగ్ ప్రోగ్రాం ను ఏర్పాటు చేశారు.. దీనిలో భాగంగా వైద్యులు సిపిఆర్ పై పలు విషయాలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సూపర్డెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా ఇటీవల ఎక్కువమందికి గుండెపోటు కు గురవుతున్నారని, సరైన సమయంలో సిపిఆర్ అందక కొంతమంది ప్రాణాలు కోల్పోతున్నారని , ఇది చాలా దురదృష్టకరమని అన్నారు. గోల్డెన్ అవర్ సమయంలో ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన కలిగి గుండెపోటు వచ్చిన సమయంలో వ్యక్తికి సిపిఆర్ అందిస్తే ప్రాణాపాయం నుంచి కాపాడవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపర్డెంట్ నాయక్, ఆసుపత్రి ఆర్ఎంఓ నిరంజన్ , వైద్యులు మురళీకృష్ణ, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రోజా రమణి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల జీర్ణోద్ధరణకు రూ.15వేల విరాళం...




**గుడ్లవల్లేరు:అక్టోబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గుడ్లవల్లేరు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి, శ్రీ గంగానమ్మ తల్లి దేవస్థానాల జీర్ణోద్ధరణ పనులకు మంగళవారం చావా వెంకటేశ్వరరావు(కొండలు) అనే దాత రూ.15,232వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఈఆర్ఎమ్ విద్యా సంస్థల చైర్మన్ వల్లభనేని వెంకట్రావు, నెహ్రూ పశువుల సంత కమిటీ చైర్మన్ వల్లభనేని సుబ్బారావు, కార్యదర్శి ఈడ్పుగంటి ఉమా, దేవస్థాన ధర్మకర్తలు మురాల నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## అరుదైన వ్యాధితో బాధపడుతున్న యువతికి సానా సతీష్ బాబు ఫౌండేషన్ చేయూత



**కాకినాడ, అక్టోబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న ఒక యువతికి అరుదైన వ్యాధి సోకడంతో చేతులు, కాళ్లు సరిగ్గా పనిచేయకపోవడం వల్ల ఫిజియోథెరపీ అవసరమైన నేపథ్యంలో, ఆమెకు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు నిర్వహిస్తున్న ఫౌండేషన్ ద్వారా సహాయం అందించారు.యువతి పోలిశెట్టి గంగా తేజశ్వినీ ప్రజాదర్బర్లో అర్జీ సమర్పించగా, ఆ విషయం తెలుసుకున్న సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆమెకు ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది.మంగళవారం ఈ సహాయాన్ని ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్, రాజ్యసభ సభ్యుల కార్యాలయ ఇన్చార్జ్ మేకా లక్ష్మణ్ మూర్తి, నాయకులు చింతపల్లి అర్జున్, కొండబాబులు యువతిని పరామర్శించి, ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మేకా లక్ష్మణ్ మూర్తి ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయ చెక్కును తేజశ్వినీకి అందజేశారు. నాయకులు చింతపల్లి అర్జున్ మాట్లాడుతూ "పోలిశెట్టి గంగా తేజశ్వినీ చాలా ప్రతిభావంతురాలు. కానీ అరుదైన వ్యాధి కారణంగా ఆమెకు శారీరక సమస్యలు ఏర్పడడంతో వైద్యుల సూచన మేరకు ఫిజియోథెరపీ కొనసాగుతున్నప్పటికీ, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ప్రజాదర్బర్లో అర్జీ పెట్టుకోవడంతో ఫౌండేషన్ ఆమెకు చేయూత అందించిందన్నారు. భవిష్యత్తులో కూడా సహాయం కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు అవసరాల హరి తదితరులు పాల్గొన్నారు.


## నూతన డిజిపి బత్తుల శివధర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఈ.వి. శ్రీనివాస్ రావు



**హనుమకొండ,అక్టోబర్:14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇటీవల రాష్ట్ర నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి)గా బాధ్యతలు స్వీకరించిన బత్తుల శివధర్ రెడ్డి ని హైదరాబాద్ లోని ఆయన కార్యాలయంలో మంగళవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు మరియు బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అక్టోబర్ 21 నుండి ప్రారంభమయ్యే పోలీస్ అమరవీరుల వారోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రికార్డు స్థాయిలో రక్తదాన శిబిరాలు నిర్వహించాలని కోరారు. దీనికి డిజిపి బత్తుల శివధర్ రెడ్డి సానుకూలంగా స్పందించి, పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు .

# ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయం


**● అన్ని వర్గాలకు సముచితంగా విద్యావకాశాలు ● వర్గీకరణ ఫలితాలు కండ్లముందు కనిపిస్తున్నాయి ● విద్యాశాఖ అధికారులతో సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ ● డ్రాప్ అవుట్స్ అవకుండా చర్యలు తీసుకోవాలని సూచించిన మంత్రి ● ఫాకల్టీ, సీనియర్లతో మెంటార్‌షిప్ ప్రోగ్రామ్ నిర్వహించాలని ఆదేశం**



**హైద్రాబాద్, అక్టోబర్ 14** :(వార్తా ప్రభ ప్రతినిధి)ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణతో విద్యావకాశాల్లో సామాజిక న్యాయం సాధ్యపడిందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఇంతకాలం ప్రొఫెషనల్ కోర్సుల్లో నామమాత్రంగా ఉన్న వర్గాలకు, రిజర్వేషన్ల వర్గీకరణతో ఈ ఏడాది సముచిత ప్రాధాన్యం లభించిందని ఆయన పేర్కొన్నారు.ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన కులాలకు చెందిన పిల్లలకు కూడా ఈ ఏడాది మెడికల్, ఇంజనీరింగ్ వంటి ప్రొఫెషనల్ కోర్సుల్లో సముచిత సంఖ్యలో సీట్లు రావడం సంతోషంగా ఉందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణతోనే ఇది సాధ్యమైందని ఆయన తెలిపారు.ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా విభజిస్తూ ప్రభుత్వం రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ రిజర్వేషన్ల ప్రకారమే ఈ ఏడాది ఇంజనీరింగ్, మెడికల్ తదితర కోర్సుల సీట్లను భర్తీ చేశారు.ఈ మేరకు ఇంజనీరింగ్, మెడికల్ తదితర కోర్సుల్లో ఆయా వర్గాల విద్యార్థులకు వచ్చిన సీట్లు, ఇతర అంశాలపై విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష చేశారు. మంగళవారం ఉదయం సెక్రటేరియట్‌లో జరిగిన ఈ సమావేశంలో ఎడ్యుకేషన్ సెక్రటరీ, డాక్టర్ యోగితారాణా, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ కుమార్, జేఎన్‌టీయూ వీసీ కిషెన్ కుమార్ రెడ్డి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ఘంట చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి బావురి, మెహతర్, మాంగ్, బేడ బుడగ జంగం, మన్నె, కొలుపులవాండ్లు తదితర అత్యంత వెనుకబడిన కులాల పిల్లలకు ప్రభుత్వ మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో సీట్లు వచ్చాయని అధికారులు మంత్రికి వివరించారు.ఎంబీబీఎస్‌లో ఎస్సీ గ్రూప్ 1లో ఉన్న కులాల పిల్లలకు 41 సీట్లు, ఎస్సీ గ్రూప్ 2లో ఉన్న కులాల పిల్లలకు 561 సీట్లు, ఎస్సీ గ్రూప్ 3లో ఉన్న కులాల పిల్లలకు 324 సీట్లు వచ్చాయని అధికారులు తెలిపారు.ఇంజనీరింగ్‌లో ఎస్సీ గ్రూప్ 1లో ఉన్న కులాల పిల్లలకు 378 సీట్లు, ఎస్సీ గ్రూప్ 2లో ఉన్న కులాల పిల్లలకు 8246 సీట్లు, ఎస్సీ గ్రూప్ 3లో ఉన్న కులాల పిల్లలకు 5466 సీట్లు వచ్చాయని అధికారులు వెల్లడించారు.ఫార్మసీలో ఎస్సీ గ్రూప్ 1లో ఉన్న కులాల పిల్లలకు 60 సీట్లు, ఎస్సీ గ్రూప్ 2లో ఉన్న కులాల పిల్లలకు 1603 సీట్లు, ఎస్సీ గ్రూప్ 3లో ఉన్న కులాల పిల్లలకు 898 సీట్లు వచ్చాయని అధికారులు తెలిపారు.గ్రూప్ 2, గ్రూప్ 3 కులాల పిల్లలు తమకు రిజర్వ్ చేసిన సీట్లతో పాటు, ఓపెన్ కేటగిరీలోనూ పెద్ద సంఖ్యలో సీట్లు సాధించారని అధికారులు వెల్లడించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సమాజంలో అట్టడుగు వర్గాల అభివృద్ధి విద్యతోనే సాధ్యం అవుతుందని తమ ప్రభుత్వం నమ్ముతోందన్నారు. ఇందుకు అనుగుణంగానే సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, కుల గణన, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు.రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలు కండ్ల ముందు కనిపిస్తున్నాయన్నారు. రిజర్వేషన్ల వర్గీకరణతో ఇన్నాళ్లూ గుర్తింపునకు నోచుకోని వర్గాల పిల్లలకు కూడా ఉన్నత విద్యావకాశాలు రావడం సంతోషంగా ఉందన్నారు.దశాబ్దాల వర్గీకరణ కలను నెరవేర్చుకోవడం, మొదటి ఏడాదిలోనే వర్గీకరణ ఫలాలు ఆయా కులాలకు అందడం మరింత ఆనందాన్ని ఇస్తోందన్నారు.వర్గీకరణ అనేది అత్యంత వెనుకబడిన కులాల వారికి చేయూతనిచ్చి సామాజిక న్యాయాన్ని సాధించడం కోసమే తప్ప, ఏ కులానికి వ్యతిరేకం కాదు అని తాము మొదట్నుంచీ చెబుతున్నామని, ఎంబీబీఎస్, ఇంజనీరింగ్, ఫార్మసీ తదితర సీట్ల కేటాయింపుతో ఇది మొదటి ఏడాదిలోనే నిరూపితం అయిందన్నారు.రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యం సంపూర్ణంగా నెరవేరాలంటే.. ఇంజనీరింగ్, మెడికల్ అడ్మిషన్లలో సీట్లు పొందిన ఎస్సీ కులాల విద్యార్థులు, ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రాప్ అవుట్ అవకుండా చూసుకోవాలని విద్యాశాఖ అధికారులకు మంత్రి సూచించారు.అత్యంత వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన పిల్లలు ఆర్థిక ఇబ్బందులు, ఇంగ్లీష్ భాష రాకపోవడం వంటి సమస్యలతో ఆత్మన్యూనత భావానికి లోనయ్యే ప్రమాదం ఉందని, ఇది డ్రాప్ అవుట్స్‌కు దారి తీస్తుందని మంత్రి హెచ్చరించారు.ఎట్టి పరిస్థితుల్లోనూ ఆయా విద్యార్థులు ఆత్మన్యూనతకు లోను అవకుండా చూసుకోవాలన్నారు.విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, స్టడీ మెటీరియల్ ఉచితంగా అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.ప్రత్యేక తరగతుల నిర్వాహించాలని, సైకాలజిస్టులతో మోటివేషన్ క్లాసులు చెప్పించాలని సూచించారు.విద్యార్థులను బృందాలుగా ఏర్పాటు చేసి టీచింగ్ ఫాకల్టీని, సీనియర్ స్టూడెంట్లను మెంటార్లుగా నియమించాలని సూచించారు.అకాడమిక్స్‌తో పాటు లాంగ్వేజ్, ఇతరత్ర అవసరమైన స్కిల్స్ నేర్పించేందుకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలని సూచించారు.విద్య, వైద్య రంగంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు.విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేశారు.

## మరియాకు నోబెల్..
## నార్వేలో దౌత్య కార్యాలయం మూసివేసిన వెనుజువెలా





ఈ ఏడాది ప్రతిష్ఠాత్మకమైన నోబెల్ శాంతి బహుమతిని వెనుజువెలా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాదో దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఈ ఎంపికపై భగ్గుమన్న వెనుజువెలా ప్రభుత్వం ప్రతీకార చర్యలు చేపట్టింది. అందులోభాగంగా నార్వేలోని తమ దౌత్య కార్యాలయాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు వెనెజువెలా విదేశాంగ మంత్రిత్వశాఖ సోషల్ మీడియా పోస్టులో వెల్లడించింది. తమ దౌత్య కార్యకలాపాల అంతర్గత పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. మరోవైపు.. జింబాబ్వే, బుర్కినా ఫాసో వంటి దేశాల్లో తమ ప్రాతినిధ్యం పెంచుకునేందుకు గాను ఆస్ట్రేలియాలోని తమ రాయబార కార్యాలయాన్ని మూసివేస్తున్నట్లు పేర్కొంది. వెనెజువెలా ప్రభుత్వ నిర్ణ యంపై నార్వే విదేశాంగ మంత్రిత్వశాఖ అసంతృప్తి వ్యక్తం చేసింది. అనేక విషయాల్లో తమ మధ్య చర్చలు కోరుకుం టున్నామని తెలి పింది. ఆ దిశగా పని చేస్తుందని వివ రించింది. ఈ సందర్భంగా నోబెల్ బహుమతి ప్రకటించడం అనేది నార్వే ప్రభుత్వానికి చెందిన స్వతంత్ర నిర్ణయమని స్పష్టం చేసింది. వెనెజువెలా ప్రతిపక్ష నాయకు రాలు మచాదో. దేశ ప్రజల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసినందుకు గాను ఆమెకు ఈ పురస్కారం ఇస్తున్నట్లు నార్వే నోబెల్ కమిటీ పేర్కొంది. వెనెజువెలాకు ప్రస్తుతం నికోలస్ మదురో అధ్యక్షుడిగా ఉన్నారు. అయితే, మదురో ఎన్నికను యూఎస్‌తో సహా పలు దేశాలు గుర్తించలేదు. మచాదోకు నోబెల్ ప్రకటించడంపై అక్కడి ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించలేదు. ఈ క్రమంలోనే దౌత్య కార్యాలయం మూసివేయడం గమనార్హం. ఇక, తనకు దక్కిన ఈ అవార్డును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు అంకిత మిస్తున్నట్లు మచాదో పేర్కొన్నారు.

# ఫ్రాన్స్‌లో రాజకీయ అనిశ్చితి..
## ఓటమి పాలైన బేరూ ప్రభుత్వం



పారిస్: ఫ్రాన్స్‌లో ప్రధానమంత్రి ఫ్రాన్సువా బేరూ నాయకత్వంలోని మైనారిటీ ప్రభుత్వం ఓటమిపాలైంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై పార్లమెంటులో జరిగిన ఓటింగులో ప్రభుత్వానికి అనుకూలంగా 194 మంది సభ్యులు, ప్రతికూలంగా 364 మంది ఓటేశారు. దీంతో ప్రధాని బేరూ.. అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మెక్రాన్‌కు రాజీనామా సమర్పించక తప్పని పరిస్థితి తలెత్తింది. 74 సంవత్సరాల బేరూ గత సంవత్సరం డిసెంబరులో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. తాజా పరిణామాల నేపథ్యంలో మరోసారి ఫ్రాన్స్‌లో అనిశ్చితి రాజ్యమేలనుంది. బడ్జెట్ సమస్యలు, ఉక్రెయిన్ యుద్ధం, గాజా పరిస్థితి, అమెరికా అధ్యక్షుని విధానాల్లో గందరగోళం కారణంగా ఫ్రాన్స్ అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న సమయంలో తాజా పరిణామం చోటు చేసుకుంది. బేరూ ఓటమి పాలవుతారని అందరూ ఊహించారు గానీ ఇంత ఘోర పరాజయానికి గురవుతారని ఎవరూ అనుకోలేదు! సొంత పార్టీలోనే కొందరు ఆయనకు ఓటేయలేదని తెలుస్తోంది. బేరూ పరాజయం ఫ్రాన్స్ రుణ సంక్షోభాన్ని పరిష్కరించబోదని అధికార పార్టీ సభ్యుడొకరు అన్నారు.

## కోల్డ్రిఫ్ సహా మూడు దగ్గు సిరప్‌లు 'నాసిరకమైనవి' : డబ్ల్యుహెచ్ఒ




న్యూఢిల్లీ : కోల్డ్రిఫ్ సహా మూడు దగ్గు సిరప్‌లు నాసిరకమైనవిగా ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) గుర్తించింది. వాటి విక్రయం మరియు వినియోగంపై అన్ని రాష్ట్రాలకు హెచ్చరిక జారీ చేసింది. కల్తీ దగ్గు సిరప్ కోల్డ్రిఫ్‌ను సేవించడంతో మధ్యప్రదేశ్‌లో 22మంది చిన్నారులు మరణించిన సంగతి తెలిసిందే. దీంతో పాటు రెడ్‌నెక్స్ ఫార్మాన్యూటికల్స్ తయారుచేసిన రెస్పిఫ్రెస్ టిఆర, షేప్ ఫార్మాకి చెందిన రీలైఫ్‌ను కలుషితమైన మరియు నాసిరకమైన ఉత్పత్తులుగా గుర్తించినట్లు యుఎన్ తన తాజా ఉత్తర్వుల్లో పేర్కొంది.ఈ సిరప్‌ల్లో విషపూరిత డైథిలిన్ గ్లైకాల్ అనుమతించదగిన పరిమితి కంటే సుమారు 500 రెట్లు ఉన్నట్లు సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సిడిఎస్‌సిఒ) పేర్కొంది. దగ్గు సిరప్ మరణాల గురించి సిడిఎస్‌సిఒ డబ్ల్యుహెచ్‌ఒకి తెలిపింది. కలుషితమైన మెడిసిన్స్ ఏవీ కూడా ఎగుమతి చేయబడలేదని వెల్లడించింది.నమూనాలను సేకరించిన తర్వాత.. కోల్డ్రిఫ్ దగ్గు సిరప్‌లో విషపూరితమైన రసాయ పదార్థం డైథిలిన్ గ్లైకోల్ (డిఇజి) 8.6శాతం ఉన్నట్లు గుర్తించింది. ఇది అనుమతించదగిన పరిమితి 0.1శాతం కంటే చాలా ఎక్కువ. అయితే నిషేధం విధించిన గుజరాత్‌లోని రెడ్‌నెక్స్ ఫార్మాన్యూటికల్స్ తయారు చేసిన రెస్పిప్రెష్ టిఆర్‌లో 1.342శాతం ఉందని, అనుమతించదగిన స్థాయి కంటే చాలా అధికంగా ఉన్నట్లు పేర్కొంది. జనవరి 2025లో తయారు చేయబడిన డిసెంబర్ 2026తో గడువు ముగియనున్న ఈ సిరప్‌ను పరిశోధనా ఫలితాలు వెలువడిన వెంటనే వెనక్కు తీసుకున్నట్లు సిఆర్‌డిఎస్‌ఒ పేర్కొంది. ఈ ఉత్పత్తి మొత్తాన్ని కేంద్రం నిలిపివేసినట్లు తెలిపింది.

## బెంగళూరు రోడ్లపై విదేశీ విజిటర్ వ్యాఖ్యలు..
## ఇబ్బందిపడిన కిరణ్ మజుందార్ షా



బెంగళూరు రోడ్లు ఇటీవల తరచూ వార్తల్లో నిలుస్తున్నాయి. ప్రముఖ ఔషధ తయారీ సంస్థ బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా తాజాగా ఈ అంశంపై స్పందించారు. తన బయోకాన్ పార్క్ ఆఫీస్‌లో విదేశానికి చెందిన బిజినెస్ విజిటర్ చేసిన వ్యాఖ్యలతో ఆమె ఇబ్బందిపడ్డారు. ఆ విషయాన్ని వెల్లడిస్తూ కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను ట్యాగ్ చేశారు."బయోకాన్ పార్క్‌కు ఇటీవల ఓ విదేశీ బిజినెస్ విజిటర్ వచ్చారు. అప్పుడు ఆ వ్యక్తి నాతో.. 'రోడ్లు ఎందుకు ఇంత దారుణంగా ఉన్నాయి. చుట్టూ ఎందుకు ఇంత చెత్త ఉంది..? పెట్టుబడులకు ప్రభుత్వం మద్దతు ఇవ్వాలనుకోవట్లేదా? నేను ఇప్పుడే చైనా నుంచి వచ్చాను. ఇక్కడ అనుకూల పరిస్థితులు ఉన్నా, ఎందుకు తగిన చర్యలు తీసుకోలేకపోతున్నారో అర్థం కావడం లేద'ని అన్నారు" అని మజుందార్ షా తన పోస్టులో పేర్కొన్నారు.

భారీ వర్షాలు, నిర్వహణ లోపాలతో గుంతలమయమైన బెంగళూరు రహదారులపై గతంలోనూ ఓ సీఈఓ చేసిన వ్యాఖ్యలు వైరల్ అయిన సంగతి తెలిసిందే "గతంలో ఇంటినుంచి కార్యాలయానికి వెళ్లి రావడం తేలికగా ఉండేది. ఇప్పుడు అది కఠినంగా మారిపోయింది. ఆఫీసుకు రావాలంటే మా ఉద్యోగులకు గంటన్నర పడుతుంది. రహదారులన్నీ గుంతలు, దుమ్ముతో నిండి పోయాయి. గత ఐదేళ్లలో ఈ పరిస్థితుల్లో మార్పేమీ రాలేదు. మేము ఇక్కడినుంచి వెళ్లిపోదామని నిర్ణయించు కున్నాం" అని బ్లాక్‌బక్' అనే కంపెనీ సీఈఓ రాజేశ్ యాబాజీ రాసుకొచ్చిన సంగతి తెలిసిందే. రోడ్లు, డ్రైనేజీ,

ఇచ్చేందుకు ఐటీ పార్క్‌లను తాత్కాలికంగా మూసివేయాలని టెకీలు, స్థానికులు పిలుపునిచ్చారు.

స్పందించిన కర్ణాటక మంత్రి..

కిరణ్ మజుందార్ చేసిన పోస్ట్‌పై కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే స్పందించారు. "వారు బెంగళూరులో ఏ ప్రాంతంలో పర్యటించారో నాకు కచ్చితంగా తెలియదు. అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. మౌలిక సదుపాయాల విషయంలో ఏది అవసరమో అది చేస్తున్నాం" అని బదులిచ్చారు. మజుందార్ షా ట్యాగ్ చేసిన వారిలో ఈ మంత్రి పేరు కూడా ఉంది. కాగా.. ఈ విమర్శల వేళ 'మిషన్ ఫ్రీ ట్రాఫిక్ - 2026'ను రాష్ట్రప్రభుత్వం ప్రారంభించింది.


దీనికింద 90 రోజుల్లో 1600కి.మీ. మేర రోడ్లకు మరమ్మ తులు చేయడం, పునరుద్ధరించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. దీంతో 2026 మార్చికి కొంతమేర ట్రాఫిక్ సమస్య తీరుతుందని అంచనా వేస్తున్నారు.

## పార్టీ బలోపతానికి అంకితభావంతో పనిచేయాలి..

**నిర్మల్, అక్టోబర్ 14 (వార్తా ప్రభ ప్రతినిధి)** నిర్మల్ జిల్లా బై%శీ%సా టౌన్ లో నిర్వహించిన సంఘటన్ శ్రీజన్ అభియాన్ నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ ( డిసిసి) అధ్యక్షుల ఎంపిక నేపథ్యంలో ఏఐసీసీలు ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లాలోని పరిశీలకులు అజయ్ సింగ్, పిసిసి పరిశీలకులు, మిద్దెల జితేందర్, టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ,గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు, లకవత్ దాణపతి, డిసిసి అధ్యక్షులు కూచూరి శ్రీహరి, జిల్లా కేంద్రంలో పర్యటించారు, మంగళవారం భైంసా రోడ్డులో ఉన్న గౌరీ శంకర్ ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం ఒంటిగంటకు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

## 'భారతరత్న' ఏ.పి.జె.అబ్దుల్ కలామ్

(ప్రపంచ విద్యార్థుల దినోత్సవం)



ప్రముఖ క్షిపణి శాస్త్రవేత్త,భారతదేశపు మిస్సైల్ మ్యాన్, ప్రొఫెసర్, భారతదేశ 11వ రాష్ట్రపతి అయిన భారతరత్న ఏ.పి.జె.అబ్దుల్ కలామ్ తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో ఓ పేద ముస్లిం కుటుంబంలో జైనులబ్దీన్,ఆషియమ్మ దంపతులకు 1931 అక్టోబరు 15వ తేదీన జన్మించారు.ఈయన పూర్తి పేరు అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్.ఈయన చదువుకుంటూనే చిన్న తనం నుండే కుటుంబ పోషణకు సహాయపడడానికై పేపర్ బాయ్ గాను, చిన్న చిన్న పనులను చేసేవారు.తిరుచిరాపల్లిలోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో భౌతిక శాస్త్రం అభ్యసించారు.తరువాత చెన్నైలోని మద్రాస్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నుండి ఏరో స్పేస్ ఇంజనీరింగ్ పట్టా పొందారు.1958లో డిఫెన్స్ శాఖలో సీనియర్ సైంటిఫిక్ అసిస్టెంట్ గా పనిచేశారు.రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థలోనూ,భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లోను శాస్త్రవేత్తగా పనిచేశారు.ఇస్రోలో ఏరోస్పేస్ ఇంజనీరుగా పనిచేశారు.బాలిస్టిక్ క్షిపణి,ప్రయోగ వాహన సాంకేతిక అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు.భారతదేశ శాస్త్రీయ సలహాదారుగా పని చేసారు.అగ్ని,పృథ్వి,ఆకాశ్, త్రిశూల్,నాగ్ మొదలైన క్షిపణుల రూపకల్పనలో ఈయనే ముఖ్య పాత్ర పోషించారు.1998 మే11వ తేదీన రాజస్థాన్ లోని ప్రోక్రాన్ వద్ద'ఆపరేషన్ శక్తి' పేరుతో జరిపిన అణు పరీక్షలు విజయవంతం కావడంలో ఈయన కీలకమైన పాత్ర పోషించారు.ఈ విజయంతో భారతదేశం ప్రపంచంలో ఆరవ అణ్వస్త్ర దేశంగా అవతరించింది. నాటి నుండి ప్రతీ సంవత్సరం మే 11వ తేదీన 'టెక్నాలజీ డే'గా జరుపుకుంటున్నాము.'కలలు కనండి,కలలను సాకారం చేసుకోడానికి కృషిచేయండి' అని విద్యార్థులకు,యువతకు పిలుపునిచ్చేవారు. ఈయన ఏ హోదాలోనున్ననూ నిగర్విగా ఉంటూ,సామాన్య జీవితం గడిపుతూ నిగర్వి,నిందారహితుడిగా ఉండసాగారు.ఈయన పెండ్లి చేసుకోకుండా బ్రహ్మచారిగానే ఉండిపోయారు.ఈయనను 2002లో భారతీయ జనతాపార్టీ తరపున రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించగా ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెసు పార్టీ మద్దతు తెలిపింది.ఆ ఎన్నికల్లో వామపక్ష పార్టీలు బలపరిచిన లక్ష్మీ సెహగల్ పై విజయం సాధించారు.2002 జులై 25 నుండి2007 జులై 24 వరకు రాష్ట్ర పతి పదవిలో కొనసాగారు.ఈయనకు పలు విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్ లను బహూకరించాయి.కేంద్ర ప్రభుత్వం1981లో 'పద్మభూషణ్',1990లో 'పద్మ విభూషణ్'తో పాటు భారతదేశంలో రక్షణ సాంకేతిక పరిజ్ఞానం యొక్క శాస్త్రీయ పరిశోధన మరియు ఆధునీకరణకు చేసిన కృషికి గాను 1997లో భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారం అయిన 'భారతరత్న'ఇచ్చి గౌరవించడం జరిగింది.2013లో అంతరిక్ష సంబంధిత ప్రాజెక్టుకు నాయకత్వంవహించి విజయవంతం చేసిన కలామ్ కు అమెరికాకు చెందిన నేషనల్ స్పేస్ సొసైటీ నుండి 'వాన్ బ్రాన్'అవార్డుని ఇచ్చి గౌరవించింది. "ది వింగ్స్ ఆఫ్ ఫైర్' పేరుతో ఆత్మకథ రాసుకున్నారు. భారతదేశానికి శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా సేవలందించిన మహనీయుడు ఏ.పి.జె.అబ్దుల్ కలామ్ 84ఏళ్ళ వయసులో 2015 జులై 27న షిల్లాంగ్ లోని ఐ.ఐ.యంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ... ప్రసంగం మధ్యలోనే గుండెపోటు రావడంతో వేదికపైనే కుప్పకూలి పోయారు.వెంటనే స్థానిక బెథాని ఆస్పత్రికి తరలించి వైద్యమందించినా వైద్యులు చేసిన ప్రయత్నాలేవీ కలామ్ ప్రాణాలను కాపాడలేకపోయాయి.కలాం ఆసుపత్రినందే తుది శ్వాస విడిచారు.కలామ్ జన్మదినమైన అక్టోబరు 15వ తేదీని 'యువ పునరుజ్జీవన దినోత్సవం'గా తమిళనాడు ప్రభుత్వం అమలు చేస్తుంది. 2015లో ఐక్యరాజ్య సమితి అబ్దుల్ కలాం జయంతిని 'ప్రపంచ విద్యార్థుల దినోత్సవం'గా ప్రకటించింది.

**అబ్దుల్ కలాం మంచి మాటలు:-** విజయాన్ని చూసి మురిసిపోవద్దు అది తొలి అడుగుమాత్రమేగమ్యం కాదు!! నీ ధ్యేయంలో నువ్వు నెగ్గాలంటే నీకు ఏకాగ్రతతో కూడిన అంకితభావం కావాలి. కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి. కష్టాలు నిన్ను నాశనం చేసేకి రాలేదు నీ శక్తి సామర్థ్యాలను బయటకు తీసి నిన్ను నువ్వు నిరూపించుకునేందుకు వచ్చాయి. కష్టాలకు కూడా తెలియాలి నిన్ను సాధించడం కష్టమని. కష్టాలు ఎదురైనప్పుడే మనిషికి విజయం విలువ ఏంటో తెలుస్తుంది. అపజయాలు తప్పులు కావు.అవి విజయానికి పాఠాలు. మనస్ఫూర్తిగా పనిచేయని వారు..జీవితంలో విజయం సాధించలేరు. నీ విజయానికి అడ్డుపడేది..నీలోని ప్రతికూల ఆలోచనలే. క్రింద పడ్డామని ప్రయత్నం ఆపితే చేసే పనిలో ఎన్నటికీ విజయం సాధించలేము. మనం కేవలం మన విజయాల నుంచే పైకి రాలేము. అపజయాల నుంచి కూడా ఎదగడం నేర్చుకోవాలి. కష్టాలు అనుభవించాక వచ్చే విజయాలు ఎంతో తృప్తినిస్తాయి. విజయం అంటే మీ సంతకం ఆటోగ్రాఫ్ గా మారడమే.

**- కొల్లాబత్తుల సూర్య కుమార్.**

## ఆశ లేకపోతే.. జీవితమే లేదు
## 'సీఎం' పోస్ట్‌పై డీకే ఆసక్తికర వ్యాఖ్యలు




బెంగళూరు: కర్ణాటకలో 'సీఎం మార్పు' అంశం మరోసారి తెర పైకి వచ్చింది. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణం. ఆశ లేకపోతే జీవి తమే లేదంటూ 'ముఖ్య మంత్రి పదవి'పై డీకే తాజాగా ఓ సదస్సులో పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. 'ఇండియాటుడే కాంక్లేవ్ సౌత్ 2025'లో డీకే శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెండో అర్ధభాగంలో ముఖ్యమంత్రి పదవి చేపడతారా? అని అడిగిన ప్రశ్నకు ఆయన ఆసక్తికరంగా బదులిచ్చారు. నేరుగా సీఎం పోస్ట్ గురించి ప్రస్తావించకుండా.. "దీనికి నేను జవాబు చెప్పను. కాలమే అన్నింటికీ సమాధానం చెప్పాలి.. చెబుతుంది కూడా..! ఈ ప్రపంచంలో ఎవరైనా సరే ఆశతోనే జీవించాలి.

# ప్రజల ఆహార భద్రతకు నాణ్యమైన రేషన్ తప్పనిసరి

(సి. హెచ్. ప్రతాప్)

రేషన్ షాపుల్లో నాసిరకం సరుకుల పంపిణీపై వార్తలు ఇటీవల డిజిటల్ మాధ్యమాల్లో, పత్రికల్లో వరుసగా వెలువడుతూ ప్రజల్లో ఆందోళన రేపుతున్నాయి. పేద, మధ్యతరగతి ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇచ్చే ప్రజా పంపిణీ వ్యవస్థలో నాణ్యత లేని ధాన్యాలు, పప్పులు, బియ్యం పంపిణీ అవుతున్నాయనే అంశం తీవ్ర చర్చకు దారితీసింది. ఈ పరిస్థితి ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యం అయిన "ప్రజల పోషక భద్రత"ను బలహీనపరుస్తోంది. ఈ సమస్యకు మూల కారణాలు సరఫరా వ్యవస్థలో లోపాలు, పర్యవేక్షణలో నిర్లక్ష్యం, అవినీతి. ధాన్యం కొనుగోలు దశ నుంచే నాణ్యతా ప్రమాణాలను పాటించకపోవడం, ఎక్కువ కాలం గిడ్డంగుల్లో నిల్వ చేయడం, సరైన తేమ నియంత్రణ లేకపోవడం వలన ధాన్యాలు పాడవడం, బూజు పట్టడం జరుగుతోంది. కొంతమంది రేషన్ డీలర్లు నాసిరకం సరుకులను ప్రజలకు పంపిణీ చేసి, మంచి నాణ్యత గల ధాన్యాలను మార్కెట్‌లో అమ్ముతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిల్వ గిడ్డంగులలో తేమ నియంత్రణ, శుభ్రత సక్రమంగా లేకపోవడంతో పురుగులు, బూజు వేగంగా వ్యాపిస్తున్నాయి. నాసిరకం ఆహారం ప్రజారోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావం చూపుతుంది. నాణ్యత లేని పప్పులు, గోధుమలు, బియ్యం వంటి ధాన్యాలు పోషక విలువలను కోల్పోతాయి. దీనివల్ల పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధుల్లో పోషకాహార లోపం, రక్తహీనత, ఎదుగుదలలో ఆటంకం వంటి సమస్యలు పెరుగుతున్నాయి. పాడైపోయిన లేదా బూజు పట్టిన ఆహారాన్ని తీసుకోవడం వలన ఆహార విషబాధలు, వాంతులు, కడుపు నొప్పులు వంటి సమస్యలు కలుగుతున్నాయి. బూజులో ఉండే విషరసాయనాలు కాలేయాన్ని దెబ్బతీసి, దీర్ఘకాలంలో క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు దారితీయవచ్చు. అలాగే నాసిరకం ఆహారం నిరంతరం తీసుకోవడం వలన రోగనిరోధక శక్తి తగ్గి, తరచూ అనారోగ్యాలు రావడం వల్ల కుటుంబాల ఆర్థిక స్థితి కూడా క్షీణిస్తోంది. ఈ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద, గిడ్డంగుల్లో, రేషన్ షాపుల్లో క్రమం తప్పకుండా నాణ్యత తనిఖీలు జరగాలి. సరుకులను పంపిణీకి ముందు నాణ్యత పరీక్షించి ధృవీకరించే వ్యవస్థ ఉండాలి. అవినీతికి పాల్పడిన డీలర్లు, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా నిర్లక్ష్యానికి ముగింపు పలకాలి. గిడ్డంగుల్లో తేమ, ఉష్ణోగ్రతలను సాంకేతిక పద్ధతుల ద్వారా పర్యవేక్షించి ధాన్యాలు పాడవకుండా చూడాలి. బయోమెట్రిక్ విధానాల ద్వారా నిజమైన లబ్ధిదారులకే సరుకులు చేరేలా పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలి. రేషన్ సరుకుల నాణ్యత, నిల్వ తేదీలు వంటి వివరాలను ప్రజలకు పారదర్శకంగా అందించాలి. ఫిర్యాదులను స్వీకరించడానికి టెలిఫోన్ హాట్‌లైన్ లేదా ఆన్‌లైన్ పోర్టల్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రజా భాగస్వామ్యాన్ని పెంపొందించాలి. ఆధునిక, సురక్షితమైన గిడ్డంగులను నిర్మించడం ద్వారా ధాన్యాల నాణ్యతను కాపాడవచ్చు. ప్రజా పంపిణీ వ్యవస్థ కేవలం ఆహారం అందించే వ్యవస్థ మాత్రమే కాదు, అది ప్రజల ఆరోగ్యానికి పునాది. నాసిరకం సరుకుల పంపిణీ అనేది నిశ్శబ్ద విషప్రయోగంలాంటిది. ఈ అంశంపై మీడియాలో వస్తున్న వార్తలు ప్రభుత్వాన్ని అప్రమత్తం చేయాలి. ప్రజల విశ్వాసాన్ని కాపాడడం, నాణ్యమైన ఆహారం అందించడం ప్రభుత్వం యొక్క మౌలిక బాధ్యతగా గుర్తించాల్సిన సమయం ఇది.

# ఏపీ ప్రభుత్వం అందించిన మహోన్నత వరం

- పాఠశాలలలోనే ఆధార్ సేవలు
- ఎంపీడీవో చిన్న రాట్నాలు



విస్సన్నపేట,అక్టోబరు 14 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో 23వ తేదీ నుండి షెడ్యూల్ ప్రకారం పాఠశాలలో ఆధార్ సేవలు అందించనున్నామని ఎంపీడీవో చిన్న రాట్నాలు తెలియజేశారు. మండలంలో కొన్ని పాఠశాలలందు తల్లికి వందనం పథకంనకు సంబంధించి విద్యార్థులకు చెందిన ఆధార్ తప్పులు వలన వారికి సొమ్ము జమ కాలేదని అనివార్య కారణాల వలన కొంతమంది విద్యార్థులు తల్లిదండ్రులు ఆధార్ మార్పుల విషయంలో ముందుకు వెళ్ళకపోవడంతో ఈ ఇబ్బందులు ఏర్పడ్డాయని ఎవరికి ఏ ఇబ్బంది లేకుండా విద్యార్థులకు పాఠశాలలందే ఆధార్ మార్పులు చేసేందుకు ఏపీ ప్రభుత్వం సువర్ణ అవకాశాన్ని కల్పించిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం వలన మండలంలో ప్రతి విద్యార్థి ప్రభుత్వ అందించే ఫలాలను పొందేందుకు పరమపద సోపానం వలె బాటలు వేయడం జరిగిందన్నారు.

# నూతన ఉపాధ్యాయులు అంకితభావతో బోధించండి - ఎస్‌టియు



గుడివాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) : అంకితభావం నిబద్ధతలతో బోధించాలని నూతన ఉపాధ్యాయులని ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు డి.చంద్రశేఖర్ కోరారు. మంగళవారం స్థానిక ఎకెటిపి బాలికోన్నత పాఠశాలలో నూతనంగా ఉపాధ్యాయులుగా నిమితులైన వారిని ఎస్‌టియు అధ్వర్యంలో అభినందించారు. డీఎస్సీ 2025లో భాగంగా గుడివాడ పురపాలక సంఘ వివిధ పాఠశాలల్లో నియమించబడిన 31 మంది ఉపాధ్యాయులను ఎస్టీయు పట్టణ శాఖ సభ్యులతో కలసి ఎస్‌టియు కృష్ణాజిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి డి.చంద్రశేఖర్ అభినందిచారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యారంగ శ్రేయోభివృద్ధికి, విద్యార్థుల అభ్యసన అభివృద్ధికి నూతన ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రతి పాఠశాల విద్యార్థులతో కళకళలాడే విధంగా ఆకర్షణీయ బోధనతో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా కార్యవర్గ సభ్యులు పి.వి.ఎన్.డి.ప్రసాద్, ఐ.అరవింద్, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.జె డేనియల్, మోహన్‌రావు, పరసా శ్రీను, ఏ.ఎస్.వి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మాస్టర్ ప్లాన్ రూపకల్పన లో సూచనలు, సలహాలు అందించండి..

అక్టోబరు 14 (వార్తాప్రభ) : గుడివాడ మాస్టర్ ప్లాన్ రూపకల్పన లో సూచనలు, సలహాలు అందించాలంటూ మున్సిపల్ కమీషనర్ మనోహర్ ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 16వ తేది ఉదయం 11.00 గంటలకు గుడివాడ పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశ మందిరము నందు మాస్టర్ ప్లాన్ రూప కల్పన మరియు విజన్ డాక్యుమెంట్ తయారు చేయుటలో భాగంగా ఎ.పి.సి.ఆర్.డి.ఎ మరియు ఆర్.వి ఇంజినీరింగ్ కన్సల్టెంట్స్ వారు ప్రజల భాగస్వామ్యంతో రూపొందించుటకు సూచనలు, సలహాలు స్వీకరించుటకు సమావేశం నిర్వహించుచున్నందున ఆసక్తి గల సంస్థలు / సంఘ సమూహ సభ్యులు / మేధావులు / ప్రజలను హాజరు కావాలసినదిగా గుడివాడ పురపాలక సంఘం కమీషనర్ పేర్కొన్నారు.

# ఉమ్మడి కృష్ణా బాస్కెట్ బాల్ పోటీలలో మాంటిస్సోరీ విద్యార్థుల ప్రతిభ..




గుడివాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఎస్.జి.ఎఫ్ ఉమ్మడి కృష్ణా బాస్కెట్‌బాల్ అండర్ 14 -17 మరియు 19 విభాగాలలో సోమవారం మేరీస్టెల్లా కళాశాల (విజయవాడ) నందు జరిగిన యు -19 విభాగంలో గుడివాడ మాంటిస్సోరీ ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థి ఏ.శివ రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ జట్టుకు ఎంపిక అయ్యాడు. గత సోమవారం బి ఐ స్ స్కూల్ (నూజివీడు) నందు జరిగిన యు -17 విభాగంలో గుడివాడ మాంటిస్సోరీ విద్యార్థి జి. రాకేష్ వీర మాధవ్ ఎంపిక అయినాడు. మరోక విద్యార్థిని జైబున్నీసా యు -14 విభాగంలో "స్టాండ్ బై"గా ఎంపిక అయినది. ఈ సందర్భంగా పాఠశాల యందు నిర్వహించిన కార్యక్రమంలో మాంటిస్సోరి మహిళా సంఘం కార్యవర్గ సభ్యులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయిని జి. పద్మావతి, పాఠశాల వ్యాయామోపాధ్యాయులు జి. శ్రీనివాసరావు, ఎం. సత్యఅన్వేష్ లను మరియు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులకు తమ అభినందనలు తెలియజేశారు.

# పాత ఇందిరానగర్ కాలనీలో మౌళిక వసుతులు కల్పించండి - భవిష్యత్ భద్రత దళం



గుడివాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) : బేతవోలులోని పాత ఇందిరానగర్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించలని కోరుచూ భవిష్యత్ భద్రత దళం అధ్వర్యంలో నిరసన తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్‌డివో కార్యాలయం వద్ద పాత ఇందిరానగర్ కాలని వాసులతో కలసి భవిష్కత్ భద్రత దళం వ్యవస్థాపుకుడు వైవి మురళీకృష్ణ మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి పాత ఇందిరానగర్ కాలనీ వాసులకు రోడ్లు, డ్రెయిన్లు, లైట్లు లేక అవస్తలు పడుతున్నారన్నారు. ప్రతి ఎన్నికల ముందు వివిధ రాజకీయపార్టీలకు చెందిన వారు వచ్చి మాకు ఓట్లు వేస్తే మీ వార్డుకు మౌలిక సదుపాయాలు కలిపిస్తామని ఓట్లు వేయించుకొని వార్డు ప్రజలను మోసం చేస్తున్నరన్నారు. గత 25 సంవత్సరాలుగా మునిసిపాలిటికి ఇంటి పన్నులు, ఇతర ట్యాక్స్‌లు కడుతున్న మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో మునిసిపల్ అధికారులు విఫలం అవుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు సమస్యలను పరిష్కారించాలని లేని పోరాటం చేస్తామని హెచ్చారించారు. అనతరం ఆర్‌డివో బాలసుబ్రహ్మణ్యం విన్నతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# అమర్ ఆధ్యాత్మిక సేవలు నిరూపమానం..

- రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి



గుడ్లవల్లేరు,అక్టోబరు 14 (వార్తాప్రభ) : మండలంలోని కౌతవరంకు చెందిన చిరంజీవి క్రియేషన్స్ అధినేత, ధర్మ కార్య సంస్థ ప్రతినిధి చల్లపల్లి అమర్ ప్రసాద్ చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు నిరూపమానమని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి కొనియాడారు. మంగళవారం మంగళగిరిలోని తన కార్యాలయంలో మంత్రి రామనారాయణరెడ్డిని అమర్ మర్యాద పూర్వకంగా కలిశారు. వేద పాఠశాలలకు అమర్ అందిస్తున్న సేవా కార్యక్రమాలను ఆనం కొనియాడారు. అలాగే దళితవాడల్లో హిందూ మత ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆయన పలువురికి ఆదర్శనీయమని ఆనం పేర్కొన్నారు.

# గుండె జబ్బులు పట్ల అప్రమత్తంగా ఉండాలి



తోట్లవల్లూరు,అక్టోబరు 14 (వార్తాప్రభ) : గుండె జబ్బుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య సిబ్బంది తెలియజేశారు. మండలంలోని దేవరపల్లిలో గుండె జబ్బుల పట్ల అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది.ఈ సందర్భంగా గుండెపోటుకు గురైనప్పుడు ప్రాథమికంగా తీసుకోవలసిన జాగ్రత్తలను ఆరోగ్య సిబ్బంది వివరించారు. అలాగే గుండె సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది సోనిక, సురేఖ, లావణ్య, మురళీకృష్ణ ,లక్ష్మి, ఆశా కార్యకర్తలు అరుణకుమారి, సలోమి పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత కల్పించడం అభినందనీయమం

– ఆర్యవైశ్య కార్పొరేషన్ వైస్ చైర్మన్ గోకవరపు






అక్టోబరు 14 (వార్తాప్రభ) : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్యవైశ్యులకు తగు ప్రాధాన్యత కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం గుడివాడ ఆర్యవైశ్య సంఘం మరియు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్ గోకవరపు సునీల్ నేతృత్వంలో చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తొలుత గుడివాడ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి.. అనంతరం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పాలాభిషేకానికి నిర్వహించారు. ఈ సందర్భంగా గోకవరపు సునీల్ మాట్లాడుతూ మన దేశంలోనే ప్రధాన పుణ్యక్షేత్రాలైన శ్రీశైలం, శ్రీకాళహస్తి మరియు కాణిపాకం వంటి ప్రధాన దేవాలయాలల్లో ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత కల్పిస్తూ ట్రస్టుబోర్డు మెంబర్లు గా ఆర్యవైశ్యులను నియమించిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ క్రమంలో గుడివాడలో స్థానిక శాసనసభ్యులు వెనిగండ్ల రాము కూడ ఆర్యవైశ్యులకు పెద్ద పీట వేస్తున్నారనీ హర్షం వెలిబుచ్చారు. అమరావతిలో పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటుకు స్థలం ఇవ్వడంతో పాటు పలు కార్పొరేషన్ పదవులను సైతం ఆర్యవైశ్యులకు అందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అలాగే భవిష్యత్తులో ఆర్యవైశ్యులకు పెద్దపెద్ద పదవులు రానున్నయనీ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఆర్యవైశ్య సంఘ పెద్దలు జవ్వాది గంగరాజు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు బెజవాడ బాజేశ్వరరావు, బిజెపి జిల్లా నాయకులు సూరే లక్ష్మీనారాయణ (గాంధీ), పెద్ద శివాలయం పాలకవర్గ సభ్యులు ముప్పిడి ఉమా, మోహన్ రావు, గోకవరపు నగేష్, తిరువీధుల సుబ్బారావు, పలువురు ఆర్యవైశ్య సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీరు విడుదలకు కృషిచేసిన ఎమ్మెల్యే యార్లగడ్డకు కృతజ్ఞతలు తెలిపిన ఆయకట్టుదారులు

- సాగర్ వరద జలాలను సద్వినియోగం చేసుకోవాలి
- నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు



గన్నవరం/హనుమాన్ జంక్షన్,అక్టోబరు 14 (వార్తాప్రభ) : నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ కు విడుదలవుతున్న సాగర్ జలాలతో ఆయకట్టులోని చెరువులను నింపుకుని సద్వినియోగం చేసుకోవాలని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు ఆయకట్టుదారులకు సూచించారు. ఈరోజు ఉదయం కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో అంపాపురం సబ్ మైనర్ కాలువ నుండి రంగన్నగూడెం గ్రామంలోని కురివిడిగుంట చెరువుకు విడుదలవుతున్న సాగర్ జలాలను నూజివీడు ఎన్.ఎస్.పి. డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.సీతారావమ్మ, మల్లవల్లి సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి రాంబాబు, ఆయకట్టుదారులతో కలిసి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, యార్లగడ్డ వెంకట్రావు ఎన్.ఎస్.పి. ఉన్నతాధికారులతో మాట్లాడి విశేష కృషి చేయటం వల్ల నాగార్జునసాగర్ డ్యామ్ నుండి ఎన్నో అవరోధాలను దాటి 290 కి.మీ. ప్రయాణించి ఈ ప్రాంతానికి సాగర్ జలాలు వచ్చాయని, ఇంతవరకు ఎన్.ఎస్.పి. ఆయకట్టు చివరి ప్రాంతమైన బాపులపాడు మండలంలో మల్లవల్లి, రంగన్నగూడెం వరకు మాత్రమే సాగర్ వరద జలాలు చేరాయని, ఇంకా ఆయకట్టులోని బండారుగూడెం, కోడూరుపాడు, వీరవల్లి, రేమల్లి, వేలేరులకు ఇవ్వవలసి ఉన్నదని, పైన ఉన్న ఆయకట్టుదారులు నీటిని వృధా కాకుండా ఆయకట్టు చివరి ప్రాంతానికి సాగర్ జలాలు రావటానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రంగన్నగూడెం సాగునీటి వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షులు బత్తుల సాంబశివరావు, ఆయకట్టు ప్రముఖులు కొలుసు శివయ్య, అక్కినేని కృష్ణాజి, కసుకుర్తి సుభాస్ చంద్రబోస్, బెజవాడ వెంకట కృష్ణారావు, ఎన్.ఎస్.పి. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కె.ప్రసన్నకుమార్, యార్లగడ్డ నవీన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి నిర్మాణం కోసం సంతకాల సేకరణ



గన్నవరం,అక్టోబరు 14 (వార్తాప్రభ) : గన్నవరం – ఆగిరిపల్లి ఆర్ అండ్ బి రహదారి నిర్మాణం కోసం ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం గొల్లనపల్లిలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. రహదారి నిర్మాణం ఆలస్యం కావడం వల్ల ఇప్పటివరకు అనేక ప్రమాదాలు జరిగి, ప్రాణనష్టం మరియు గాయాల సంఘటనలు నమోదయ్యాయని ఫోరం నేతలు వివరించారు. ప్రత్యేకంగా గొల్లనపల్లి, బి.బి. గూడెం, చిక్కవరం గ్రామాల ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సమస్యపై ప్రభుత్వం దృష్టి సారించాలని గతంలో పాదయాత్ర ద్వారా నిరసన కూడా తెలియజేశామని, అయినా ఏ మార్పు రాలేదని వారు తెలిపారు. "రాష్ట్రంలో గుంటలు లేని రహదారుల నిర్మాణమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వం చెబుతుంది. కానీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 మాసాలు గడుస్తున్నా నేటికీ ఈ రోడ్డు నిర్మాణం జరగలేదు" అని ఫోరం నేతలు విమర్శించారు. అందువల్ల, ఈ రోడ్డు యొక్క అవసరాన్ని వివరిస్తూ, ప్రజల నుండి సంతకాలు సేకరించి, అధికారులు మరియు ప్రజా ప్రతినిధులకు అందజేయాలని ఐక్యవేదిక నిర్ణయించింది. సమస్యకు పరిష్కారం లభించకపోతే, తీవ్రమైన ఆందోళనలు చేయనున్నట్లు నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫోరం నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావు, కొలనుపాక శివాచారి, పలగాని సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు దేశానికి తీరని లోటు


–డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వర రావు రాజీనామా



విస్సన్నపేట,అక్టోబరు 14 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో విశేష సేవలందించిన లయన్ డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయటం పరిసర ప్రాంత వాసులు షాక్ నకు గురి కావడం జరిగింది. తెలుగుదేశం పార్టీకి ఎప్పుడు ఏ అవసరం వచ్చిన వెన్నుదన్నుగా ఉన్న ఆయన నేడు రాజీనామా చేయటం మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది అని చెప్పాలి. 20 24 ఎన్నికలలో ఆయనతోపాటు ఆయన కుమారుడు డాక్టర్ చైతన్య కోడలు మరియు మనవడు కూడా గడపగడపకు వెళ్లి ఓట్లు అడిగి ఆయన మనవడు టిడిపి లిటిల్ సోల్జర్ గా అడుగులు వేయడంతో సోషల్ మీడియాలో హల్ చల్ చేయటం జరిగింది. కులమత రాజకీయాలతో సంబంధం లేకుండా పార్టీ కొరకు ఓటు బ్యాంకు రక్షించే లక్ష్యంగా ఆర్థికంగా ఎన్నో ఆర్థిక చేయూతలు అందించిన ఆయన తాతకుంట్ల గ్రామంలో అన్ని వార్డులకు సిమెంటు రోడ్లు ఏర్పాటు చేయడం జరిగింది. తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మంత్రిగా ఉన్న సమయంలో సత్తుపల్లి రోడ్డుకు డ్రైనేజీ వ్యవస్థను పునర్నిర్మాణం చేయటం లో ఆనాడు దివంగత ల్యాండ్ లార్డ్ కుక్కడపు మోహనరావు లు సంయుక్తంగా గ్రామస్తులు ఒప్పించి నిర్మించడం జరిగింది.పేదల గృహ నిర్మాణాలకు గుడులకు బడులకు ఆయన వంతు ఉదారతతో ఆర్థిక చేయూత అందించడమే గాక దాతృత్వంలో ప్రచారానికి ఒప్పుకొని ఆయన లక్షల రూపాయలు గుప్తదానం చేయడంతో పాటు విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి కళ్యాణ మండపం కొరకు లక్షల రూపాయలు విలువ చేసే ఆరు సెంట్లు స్థలాన్ని అందించడం పరిసర ప్రాంత వాసులు తెలిసిందే. గత వైసిపి ప్రభుత్వం లో టిడిపి శ్రేణులు ఇబ్బంది పడ్డాయని మన అందరి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం రావాలని బంగారు పాలన రావాలంటే చంద్రన్న పాలన రావాలనే లక్ష్యంగా ఎండనక వానక రేయనకా పగలనకా కూటమి పార్టీల గెలుపు కొరకు తాత కుంట్ల పంచాయతీ పరిధిలో కూటమి పార్టీ విజయం కొరకు పని చేయడంతో 300 పైగా మెజార్టీ ఫలాలు అందాయి. ఈనాడు మా రూపాయి పక్కవారికి పంచామే తప్ప ఎవరి రూపాయి మేము ఆశించింది లేదని ఆర్థికపరంగా బలహీనమైన వారికి వెన్నుదన్నుగా పూర్వం నుండి మేము ఉండడం జరుగుతుందని సిఫారసులతో పని లేకుండా బాధపడే వాళ్ళని ఆదుకున్న చరిత్ర మాదన్నారు. దేవుడు మాకు కలగజేసిన రూపాయి లో కొంత శాతం ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారికి అందించటం ఒక నియమంగా పెట్టుకున్నామన్నారు. ఎవరి ఒత్తిళ్లకు సంబంధం లేకుండా టిడిపి పార్టీ సభ్యత్వానికి తన ఇష్ట పూర్వకంగా రాజీనామా చేస్తున్నానన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి ఎస్ టి యు కృషి

-ఎస్టియు జిల్లా అధ్యక్షుడు ఇమ్మానియేలు



తోట్లవల్లూరు,అక్టోబరు 14 (వార్తాప్రభ) : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు లేక ఇమ్మానియేలు తెలియజేశారు. 2025 డి.ఎస్.సి లో నూతన ఉపాధ్యాయులుగా తోట్లవల్లూరు మండలం లో వివిధ పాఠశాలల్లో విధుల్లో చేరిన వారిని ఎస్.టి.యు నాయకులు కలిసి మంగళవారం నాడు అబినందనలు తెలియచేసారు.మండలంలోని పెనమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,జెడ్.పి.హెచ్.ఎస్ గరికపర్రు, వల్లూరు పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 8 మంది ఉపాధ్యాయులు నూతనంగా చేరారు.వీరికి జిల్లా అధ్యక్షుడు ఇమ్మానియేల్ తో పాటు ఎస్ టి యు నాయకులు వివిధ రకాల ప్రొఫార్మాలు,సి.ఎల్ రిజిస్టర్ ,ఎస్.టి.యు. కరపత్రాలు,పూలు, పండ్లు అందించి శుభాకాంక్షలు తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్.టి.యు జిల్లా ఉపాధ్యక్షులు జి.జయరాజు,ఎస్.టి.యు మండల అధ్యక్షులు ఐ.నాగేశ్వరరావు,రాష్ట్ర మహిళా కమిటీ సభ్యురాలు ఎస్.శ్రీలత,ఆర్థిక కమిటీ కార్యదర్శి బాల ప్రసాదరాజు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన బెల్జియం కాన్సుల్ జనరల్

## – పారిశ్రామిక వసతుల పట్ల ప్రశంస







**తిరుపతి,అక్టోబరు 14 (వార్తాప్రభ) :** ఈ ప్రాంతంలో బెల్జియన్ పారిశ్రామిక ప్రయోజనాల చర్చల నిమిత్తం ముంబైలోని బెల్జియం కాన్సుల్ జనరల్ ఫ్రాంక్ గీర్కెన్స్ మంగళవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రగతి, ఇక్కడ పెట్టుబడి అవకాశాలు, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, వ్యాపార అనుకూల వాతావరణం గురించి వివరించారు. పర్యటనలో భాగంగా ఆయన శ్రీసిటీ పరిసరాలను సందర్శించారు. శ్రీసిటీ వసతుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కాన్సుల్ జనరల్, విదేశీ పెట్టుబడిదారులకు ఇది అత్యంత అనువైన ప్రదేశం అని వ్యాఖ్యానించారు. వెర్మీరిన్ సంస్థ అధునాతన వీల్‌చైర్లు తయారు చేయడం ద్వారా బెల్జియం పరిశ్రమలకు శ్రీసిటీలో పునాది వేసిందని ప్రశంసించారు. వెర్మీరిన్ సంస్థకు శ్రీసిటీ మద్దతును అభినందిస్తూ, మరిన్ని బెల్జియన్ కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచ స్థాయి పునరావాస పరికరాల తయారీ సంస్థ వెర్మీరిన్ పరిశ్రమ శ్రీసిటీలో ఏర్పాటు కావడం ఆనందంగా ఉందన్నడాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, గ్లోబల్ భాగస్వామ్యాలను ప్రోత్సహించాలనే శ్రీసిటీ నిబద్ధతను కాన్సుల్ జనరల్ సందర్శన ప్రతిబింబిస్తుందని తెలిపారు. అనంతరం వెర్మీరెన్ కంపెనీని ఫ్రాంక్ గీర్కెన్స్ సందర్శించి, అక్కడ ఉత్పత్తులు, ఇతర పారిశ్రామిక కార్యకలాపాలను పరిశీలించారు. ఆయనతో పాటు బెల్జియంలోని ఫ్లాండర్స్ రీజియన్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కమీషనర్ జయంత్ నడిగర్, వెర్మీరెన్ మేనేజింగ్ డైరెక్టర్ (శ్రీసిటీ ప్లాంట్) సయ్యద్ రియాజ్ ఖాద్రీ పాల్గొన్నారు. అంతర్జాతీయ భాగస్వామ్యాలు, కొత్త పెట్టుబడులకు మార్గం సుగమం చేస్తూ భవిష్యత్తు దిశగా శ్రీసిటీ మరింత ముందడుగు వేస్తోందని చెప్పడానికి ఈ పర్యటన అద్దం పడుతోంది.

# ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ పనితీరుపై ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర క్షేత్ర స్థాయి పరిశీలన

**విజయవాడ,అక్టోబరు 14 (వార్తాప్రభ) :** ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, కమిషనర్ చామకూరి శ్రీధర్ సోమవారం సీతారామపురం, సంబమూర్తిరోడ్డులోని లిక్కర్ హెూమ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన "ఏపీ ఎక్సైజ్ సురక్ష " యాప్ ఎలా పని చేస్తుంది అనే విషయాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. మంత్రి రవీంద్ర మాట్లాడుతూ ప్రజలందరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, తాము కొనుగోలు చేసే మద్యం వివరాలు సరి చూసుకోవాలని సూచించారు. ఈ యాప్ ద్వారా మద్యం నిజమైనదేనా, ఏ కంపెనీది, ఎక్కడి నుంచి వచ్చిందన్న వివరాలు సులభంగా తెలుసుకోవచ్చున్నారు. అదే సమయంలో ఈ యాప్ వాడకం ద్వారా నకిలీ మద్యం విక్రయాలను అరికట్టడం, పారదర్శకతను పెంచడం సాధ్యమవుతుందన్నారు. కమిషనర్ శ్రీధర్ యాప్ సాంకేతిక అంశాలను మంత్రికి వివరించారు. మంత్రి నకిలీ మద్యం నివారణ దిశగా ఎక్సైజ్ శాఖ అధికారులు చేపట్టిన సాంకేతిక చర్యలను అభినందించారు. మంత్రి యాప్ సామర్థ్యం, వాడక సౌలభ్యం వంటి అంశాలను స్వయంగా పరిశీలించారు. అలాగే షాపులోని కొన్ని మద్యం సీసాలను యాదృచ్ఛికంగా స్కాన్ చేసి, వాటి నిజమైనదా కాదా అన్న అంశాన్ని పరీక్షించారు. యాప్ సరిగ్గా పనిచేస్తోందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ యాప్ పని తీరును మీడియా ప్రతినిధులకు ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ప్రజలందరూ



"ఏపీ ఎక్సైజ్ సురక్ష" యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని తమకు కొనుగోలు చేసే మద్యం వివరాలు తెలుసుకోవాలని మంత్రి కోరారు. ఎక్సైజ్ కమీషనర్ కు మంత్రి ఆదేశాలు జారీ చేస్తూ అక్షరాస్యత లేని వినియోగదారుల కోసం వచ్చే 45 రోజుల్లో ప్రత్యేక విధానం అభివృద్ధి చేయాలని ఆదేశించారు. విక్రేత బాటిల్‌ను స్కాన్ చేసినప్పుడు, మద్యం నిజమైనదైతే ఆ కౌంటర్ వద్ద పచ్చ లైట్ వెలగాలి, నకిలీదైతే ఎరుపు లైట్ చూపించేలా విధానం రూపొందించాలని సూచించారు.

# పెనుగంచిప్రోలు లో ఘరానా మోసం

- చిట్ ఫండ్, బంగారం స్కీముల పేరుతో సుమారు ఆరు కోట్ల రూపాయలతో పరారైన మోసగాడు.
- లబోదిబో మంటూ పోలీసులను ఆశ్రయించిన బాధితులు.






**పెనుగంచిప్రోలు,అక్టోబరు 14 (వార్తాప్రభ) :** బంగారం పై మక్కువతో కొందరు, భవిష్యత్ కు భరోసా కోసం కొందరు ఆశ పడి మోసగాడి బారిన పడ్డారు. పేదల ఆశను ఆసరా చేసుకొని వాయి దాల పద్ధతి లో బంగారం అందిస్తానని నమ్మబలికి, ప్రజలను మోసం చేసిన మోసగాడు. పెనుగంచిప్రోలు గ్రామంకు చెందిన చిన్నం చిన్న దుర్గారావు శుక్రవారం అర్ధ రాత్రి పరారైయినాడు. సుమారు 6 కోట్ల పైగా ప్రజలను మోసం చేసిన మోసగాడు చిన్న దుర్గా రావు కుటుంబంతో కలిసి పరారైనాడు. విషయం తెలుసుకున్న బాధితులు లబో దిబో మంటూ రోదిస్తూ పెనుగంచిప్రోలు పోలీసులను ఆశ్రయించారు. వివరాలు లోకి వెళితే మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు. తూర్పు బజారుకి కు చెందిన చిన్నం చిన్న దుర్గా రావు అనే చిరు వ్యాపారి రెండు దశాబ్దాలుగా బట్టలు వ్యాపారం చేస్తూ నమ్మకస్తుడుగా పేరు తెచ్చుకున్నాడు. అతడికి భార్య,ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు కలరు. వారికి పెళ్లిల్లు చేసి ఐదేళ్ల క్రితం కుమారుడు తో బట్టలు షాపు పెట్టించాడు. తాను తూర్పు బజారు వినాయకుడి గుడి సెంటర్ లో షాపు అద్దెకి తీసుకోని హెూమ్ నీడ్స్ వ్యాపారం చేస్తున్నాడు. ఈ క్రమంలోనే మండలంలో తనకున్న పరిచయాలతో చీటీలు కట్టించడం ప్రారంబి ంచాడు. తరువాత బంగారం స్కీమ్ కు తెరలేపాడు. బంగారం ధరలు ఆకాశన్నంటీ పేదలు కొనలేని స్థితికి చేరుకోవడం తో కుట్ర పన్నాడు. ఒకే దఫా గ్రాము బంగారం కొనలేని పేదలకు వాయిదా పద్దతిలో బంగారం అందిస్తానని నమ్మ బలిగాడు. సుమారు 160 మంది ఈ స్కీమ్ లో చేరారు. ఐదేళ్లు పాటు పక్క ప్రాణాళికతో ప్రజలను నమ్మించి సుమారు 6 కోట్ల పైబడి సొమ్ము చేతికి చేరిన తరువాత దెబ్బతీశాడు. కొన్నాళ్లుగా ఎవరికీ పేమెంట్లు చేయకపోవడం,బంగారం ఇవ్వక పోవడం తో అనుమానం తో కొందరు నిలదీశారు. దీంతో శుక్రవారం అర్ధ రాత్రి చిన్న దుర్గా రావు భార్య, కుమారుడు కుటుంబంతో పలాయనం చిత్తగించాడు. నాల్గు రోజులు గా హెూమ్ నీడ్స్ షాపు, కుమారుడు బట్టలు షాపు తీయకపోవడం తో అనుమానం వచ్చిన బాధితులు చిన్న దుర్గా రావు ఇంటికి వెళ్లి పరిశీలించగా ఆచూకి లేదు. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం 6 కోట్ల పైగా పేద వర్గాలను మోసం చేసినట్లు తెలుస్తుంది. ఈ మొత్తం ఇంకా పెరిగే అవకాశం ఉందని అంచన వేస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేటు గాడు మోసం చేసిన వారిలోఎక్కువ గా ఎస్.సి, బీసీ, ఎస్.టి.,మైనార్టీ వారు, కూలి పనులు చేసుకుంటూ జీవనం జరుపుతున్న వారు ఉన్నారు.

# విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరం

- విజయవాడ రూరల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లెల వసంతరావు
- జి.కొండూరు సెక్షన్ పరిధిలో విద్యుత్ విజిలెన్స్ విస్తృత తనిఖీలు
- 196 సర్వీసులకు అదనపులోడ్ క్రింద రూ.4.98 లక్షలు జరిమానా







**జి.కొండూరు,అక్టోబరు 14 (వార్తాప్రభ) :** విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరం అని, విద్యుత్ చౌర్యానికి పాల్పడితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని విజయవాడ రూరల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లెల వసంతరావు అన్నారు. ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలం, జి.కొండూరు సెక్షన్ పరిధిలోని అన్ని గ్రామాలలో విద్యుత్ విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా విద్యుత్ అధికారులు,సిబ్బంది 40 బృందాలుగా ఏర్పడి 3146 గృహ,142 వాణిజ్య సర్వీస్ లను తనిఖీ చేశారు. వాటిలో 196 సర్వీసులకు సంబంధించిన వినియోగదారులు లోడ్ ఎక్కు వగా వినియోగిస్తున్నట్లు గుర్తించారు. ఓవర్ లోడ్ పేరుతో వినియోగదారుల నుంచి అపరాధ రుసుము కింద రూ.4.98 లక్షలు వసూలు చేశారు. ఈ సందర్భంగా విజయవాడ రూరల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లెల వసంతరావు మాట్లాడుతూ విద్యుత్ వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇంజుమూరి సుధాకర్, విజిలెన్స్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.నాగేశ్వరావు, రూరల్ డివిజన్ లో ఉన్న డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,అసిస్టెంట్ ఇంజనీర్లు,ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# జిఎస్‌టి తగ్గింపుతో సామాన్యులకు ఊరట ఎమ్మెల్యే కాగిత



**పెడన,అక్టోబరు 14 (వార్తాప్రభ) :** జిఎస్‌టి తగ్గింపుతో సామాన్యులకు ఊరట కలగనుందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. సోమ వారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో జిఎస్‌టి 2.0పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. జిఎస్‌టి సంస్కరణల ద్వారా అనేక వస్తువుల ధరలు తగ్గాయని తెలిపారు. సామాన్య మధ్య తరగతి వర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. ప్రజలకు ఆర్థిక భారం తగ్గి దీపావళి పండుగను మరింత ఆనందంగా చేసుకునే సువర్ణ అవకాశం లభించిందని అన్నారు. జిఎస్టి నాలుగు స్లాబ్ నుంచి రెండు స్లాబ్ లకు పరిమితం చేయడం జరిగిందన్నారు. సామాన్యులకు ప్రయోజనం చేకూరేలా 99 శాతం వస్తువులను ఐదు శాతంస్లాబు పరిధిలోకి చేర్చారని, ఆరోగ్య భీమా పన్నును పూర్తిగా తొలగించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీ చైర్మన్ పోతన లక్ష్మీ నరసింహ స్వామి నాయుడు , ఎంపిడిఓ శైలజా కుమారి ఎమ్మార్వో రాజ్యలక్ష్మి జనసేన పెడన నియోజకవర్గ సమన్వయకర్త పంచకర్ల సురేష్ టిడీపీ ఎస్సి సెల్ రాష్ట్ర నాయకుడు గోపి నాగబాబు టీడీపి మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు బేగ్, గూడూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు దాసరి ఉమా సాయిరాం, గూడూరు మాజీ సర్పంచి పోతన రామోజీ కోళ్లపల్లి జగదీష్ రాయవరం గ్రామ జనసేన పార్టీ ప్రెసిడెంట్యర్రపోతు అయ్యప్ప, తరకటూరు నీటి సంఘం అధ్యక్షుడు నల్లమోతు మధు బాసింశెట్టి విజయ్ బాదం వినోద్ సంబంధిత శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ మోసగాళ్ల వలలో ఎవరూ పడవద్దు







**గుంటూరు,అక్టోబరు 14 (వార్తాప్రభ) :** స్థానిక టి జె పి యస్ కళాశాల లో ఈరోజు ఎన్ సి సి విభాగం వారి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ నివారణ గురించి అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టాభిపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైబర్ క్రైమ్ గురుంచి అవగాహన కలిగి ఉండాలని, గుర్తు తెలియని నంబర్స్ నుండి వివిధ రకాల మెసేజ్ వచ్చినా, మీరు లాటరీ గెలుచుకున్నారు అని వివిధ రకాల లింక్స్ మనకి పంపించినా, మీకు తక్కువ వడ్డీకి లోన్స్ ఇస్తాము అని మన ఆధార్, రేషన్ కార్డ్, పాన్ కార్డ్ పంపించండి అని చెప్పినా వాళ్ళు సైబర్ నేరగాళ్లుగా గుర్తించి వెంటనే అప్రమత్తం అవ్వాలని, అంతే కాకుండా డిజిటల్ అరెస్ట్ అంటూ మిమ్మల్ని ఎవరైనా కాల్స్ చేసి బెదిరించినా మీరు బయపడకుండా వెంటనే మాకు పిర్యాదు చేయాలని చెప్పారు. వేగంగా మారుతున్న కాలంలో సైబర్ క్రైమ్ లు కూడా వేగంగా జరుగుతున్నాయని, అందరూ జాగ్రత్తగా, దైర్యం గా, తెలివిగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో యస్ ఐ రామాంజనేయులు, సిబ్బంది రాజకుమార్, ప్రదీప్, కళాశాల ఎన్ సి సి అధికారి మేజర్ పి కుమార్ రాజా, ఇంటర్ క్యాంపస్ ఇంచార్జ్ జి సురేష్ కుమార్ మరియు ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వసతి గృహ విద్యార్థులు.. మన కంటిపాపలు..

- వారిని సొంత పిల్లల కంటే బాగా చూసుకోవాలి
- ప్రత్యేక అధికారులతో వసతి గృహాలపై నిరంతర పర్యవేక్షణ
- విద్యార్థులు కెరీర్ పరంగా ఎదిగేలా చేయూతనివ్వండి
- అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించండి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ, అక్టోబరు 14 (వార్తాప్రభ) :** పేద కుటుంబాల తల్లిదండ్రులు ఎక్కడెక్కడినుంచో ఎన్నో ఆశలతో తమ పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని వసతిగృహాలకు పంపుతారని.. ఈ చిన్నారులను మన సొంత పిల్లలకంటే బాగా చూసుకోవాలని.. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నతంగా ఎదిగేలా చేయిపట్టి నడిపించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వసతిగృహ సంక్షేమ అధికారులకు సూచించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ లక్ష్మీశ గుణదలలోని ప్రభుత్వ బీసీ కళాశాల బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులతో కలిసి అల్పాహారం చేశారు. విద్యార్థులతో ముచ్చటించి ఏర్పాట్లతో పాటు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందుతుందో లేదో అడిగి తెలుసుకున్నారు. మొత్తం 165 మంది ఉన్న హాస్టల్‌లో తాగునీటి సరఫరా పాయింట్ వద్ద నీటిని పరీక్షించి చూశారు. గదులతో పాటు ప్రాంగణంలో పారిశుద్ధ్యం తీరుతెన్నులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వసతి గృహాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటోందని.. ఇందుకు సంబంధించి ఒక్కో వసతి గృహానికీ ఒక జిల్లా అధికారిని ప్రత్యేక అధికారిగా బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక అధికారులు వారానికి రెండుసార్లు వసతిగృహాలను సందర్శించి భోజనం, పారిశుద్ధ్యం, తాగునీరు ఇలా ప్రతిఒక్క అంశాన్నీ పరిశీలించి ఆన్‌లైన్లో నివేదికలు సమర్పిస్తారన్నారు. ప్రతిరోజు తాగునీటికి క్లోరిన్ టెస్ట్‌తో పాటు ప్రతివారం నైట్రేట్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు ఆహార భద్రత అధికారులు కూడా వసతిగృహాలను సందర్శించి నమూనాలను పరీక్షించనున్నట్లు వెల్లడించారు. పిల్లల ఆరోగ్యభద్రతకు భరోసా కల్పిస్తూ సేవలందించేందుకు వైద్య బృందాలు కూడా పనిచేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. వసతి గృహాల్లో చదువుకొని స్థిరపడిన వారితో మోటివేషన్ తరగతులు నిర్వహించాలని, కెరీర్ గైడెన్స్‌పైనా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. చిన్నారులు కూడా బాగా చదువుకొని తల్లిదండ్రులకు రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కలెక్టర్ వెంట వసతిగృహ ప్రత్యేక అధికారి, డీపీవో పి.లావణ్యకుమారి, వసతిగృహ సంక్షేమ అధికారి ఎ.రజనీ కుమారి, సిబ్బంది ఉన్నారు.

# కిషోరి బాలికలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్



**పెడన,అక్టోబరు 14 (వార్తాప్రభ) :** సమగ్ర శిశు అభివృద్ధి పథకం( ఐసిడిఎస్ )ఆధ్వర్యంలో కిషోరి బాలికలకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు మంగళవారం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ బహుమతులను అందజేశారు. పెడన నియోజకవర్గం గూడూరు మండల పరిషత్తు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పెడన నియోజకవర్గం గూడూరు మండల పరిషత్తు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఈ బహుమతులను అందించారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా ఈనెల 11వ తేదీన మండలంలోని పలు సచివాలయాల పరిధిలో ఈ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పోతన స్వామి నాయుడు సూపర్వైజర్ జన్ను రేవతి ఉష్రశ్రీ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హనుమాన్ జంక్షన్ లో ఆర్ ఎస్ ఎస్ శతాబ్ది మహోత్సవాలు






**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 14 (వార్తాప్రభ) :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ( ఆర్ ఎస్ ఎస్ )శతాబ్ది ఉత్సవాలలో భాగంగా గన్న వరం నియోజకవర్గం హనుమాన్ జంక్షన్ కాకాని కళ్యాణ మంటపం లో మంగళవారం సాయంత్రం సమావేశం జరిగింది. ఆర్ ఎస్ ఎస్ క్షేత్ర ప్రచారక్ భరతకుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణం, కుటుంబ విలువలు, సామాజిక సమరసత, పౌర విధులు , స్వదేశీ భావన అనే అంశాలపై పంచ పరివర్తన్ పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హిందువులు పాల్గొన్నారు. సామాజిక పరివర్తనే ధ్యేయంగా సంఘ్ శతా బ్ది నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 100 సంవత్సరాలు ప్రయాణం ఎలా సాగింది సమగ్ర సమాజ ప్రవర్తనకు ఏవిధంగా కార్య ప్రణాళిక చేసింది వివరించారు. పలు విషయాలు విపులికరించారు. ఈ కార్యక్ర మంలో విజయా డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు, విశ్వ హిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ పుట్టగుంట సతీష్ కుమార్ ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎదురువాడ శ్రీనివాసరావు, తోట మురళీ ధర్, జింకా నాలగామరాజు, తుమ్మల అంజిబాబు, సుంకర సుభాష్ చంద్రబోస్, చలసాని పూర్ణ బ్రమ్మయ్య , యలమంచిలి శ్రీరామ చంద్ర మూర్తి, నందూరి సత్య వేంకటేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కీలక ప్రగతి సూచికల (కేపిఐ) లక్ష్యాల సాధనకు అధికారులు కృషి చేయాలి..

- అలసత్వం వహిస్తే కఠిన చర్యలు
- కేపిఐ లపై సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ




**విజయవాడ, అక్టోబరు 14 (వార్తాప్రభ) :** కీలక ప్రగతి సూచికల (కే పి ఐ) లక్ష్యాల సాధనకు ప్రతి శాఖ కృషి చేయాలని, ఇందుకు సరైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులకు సూచించారు. స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కీలక ప్రగతి సూచికల పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ... కెపిఐ ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్లో అప్డేట్ చేయాలని చెప్పారు. వార్షిక తలసరి ఆదాయ వృద్ధితో పాటు వృద్ధిరేటు 18 శాతం ఉండాలన్న లక్ష్యాల సాధనకు కృషి చేయాలన్నారు. వార్షిక రుణ ప్రణాళికలకు అనుగుణంగా రైతులు, కౌలు రైతులకు రుణాలు మంజూరు లక్ష్యాలను చేరుకోవాలన్నారు. జిల్లాలో ఉద్యాన పంటలను ప్రోత్సహించాలని చెప్పారు. మత్స్య రంగ (ఫిషరీల) విస్తరణ పై దృష్టిసారించాలన్నారు. సహకార సంఘాల పురోగతిని ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి గోనె సంచులు నేరుగా రైతుకు చేరేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. ప్రతి మంగళవారం కీలక ప్రగతి సూచికలపై సమావేశం నిర్వహిస్తామని, జిల్లా అధికారులంతా తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీపీవో వై.శ్రీలత, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188